★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony,
Hanumanthavaka Junction,
opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 2 | సంచిక : 20 | ఎడిటర్ : వై. కనకరాజు | 2008 జూన్ 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

★రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




కట్టడి లొంగని దేశాన్ని కొన్ని దేశాలు ఏకమై లొంగ దీస్తున్నాయి. ఇది ఇంతవరకు జరిగిన చరిత్ర. ఇక ముందుకూడా జరిగే దిదేనని మనం తలంచవచ్చు. మనలోమనం కట్టడి విధించుకొని సృష్టిని తర్వారా మనల్ని , లయం కాకుండా కాపాడుకొంటున్నాం.కానీ సృష్టే మనపై సునామీగానో, జల ప్రళయంగాననో, అగ్నివడగండ్ల గానో దేవునికి మనపై గల కోపంవలన తిరిగబడితే మన పరిస్థితేంటి? వాటి నెలా కట్టడిచేయగలం. భూకంపా లొస్తే ఎలా తప్పించు కోగలం? దాన్నెలా కట్టడి చేస్తాం? ఆలోచిం చండి! లేదా దేవుని వాక్యం మనమెలా రక్షింపబడతామో చెబుతుంది చదవండి...

**★ విధి నిర్ణయము కాకమునుపే యెహోవా కోపాగ్ని మీ మీదికి రాకమునుపే కూడిరండి. దేశములో సాత్వికులై ఆయన న్యాయవిధుల ననుసరించు సమస్త దీనులారా, యెహోవాను వెదకుడి; మీరు వెదకి వినయము గలవారై నీతిని అనుసరించినయెడల ఒకవేళ ఆయన ఉగ్రత దినమున మీరు దాచబడుదురు.**

మనలో మార్పుకనబడకపోతే, దేవకృపకు పాత్రులుగా మారకపోతే జరిగేనష్టాన్ని అంచనా వేయగలమేగాని అడ్డుకోలేము. ఎందుకంటే భూకంపం వచ్చి లయం చేసిన తర్వాత దాని తీవ్రత రిక్టర్ స్కేలుపై ఎంతుందో చెప్పగలం. ఎంతమంది క్షతగాత్రు లయ్యారోనని లెక్కలు కడుతున్నాం. మరెంతమంది ప్రాణాలు పోగొట్టు కున్నారో ఎంతమంది నిరాశ్రయు లయ్యారో తేల్చి చెబుతున్నామేగాని నివారించలేకపోతున్నాం. ప్రస్తుతం అటువంటి జ్ఞానం మనిషికి ఇంకా అందలేదని చెప్పవచ్చు. ప్రకృతి భీభత్సాన్ని అరికట్టాలంటే దేవుడే శరణ్యం. ప్రకృతి ద్వారా లయమగు తున్నప్పటి కంటే లయమవకముందే లయకర్తయైన దేవుని వేడుట సమంజసం. ఈ విషయం ఆధ్యాత్మిక నాయకులెందరో మనకు ప్రతిదినం అనేక విధాలా విన్పిస్తూనే ఉన్నారు. దేవుని స్వరూపాలైన మానవులు లయమగుట దేవునికిష్టమా? కాదనే చెబుతుంది బైబిలు. మానవులు తమ దుష్టతలంపులు విడిచి నీతి న్యాయములననుసరించి జీవించాలం టుంది. ఆలాగున మనం జీవిస్తే లయ కర్తయైన దేవుడు మనల్ని అనుక్షణం కాపాడతాడని బైబిల్లో అనేక వచనాలు సాక్ష్యమిస్తుంటాయి. దేవుని శక్తిని, జ్ఞానమును, సంకల్పమును, ఆసక్తిని, మనస్సును ఆయన కుమారునిగా క్రైస్తవులచే కొలువబడుచున్న యేసుక్రీస్తు బయల్పరచినట్లు మరెవరూ బయల్పరచలేదేమోనని క్రైస్తవపండితుల అభిప్రాయం. మానవులు లయం కాకుండుటకై బైబిల్లోనున్న మరి కొన్ని వచనాలు చూద్దామా మరి......

**★ నీ తండ్రి అన్నపానములు కలిగి నీతి న్యాయముల ననుసరించుచు క్షేమముగా ఉండలేదా? అతడు దీనులకును దరిద్రులకును న్యాయము తీర్చుచు సుఖముగా బ్రతికెను. ఆలాగున చేయుటే నన్ను తెలిసి కొనుట కాదా...** దేవుని తెలుసుకొనుటను గూర్చిన వివరణే పై వాక్యంలో వ్రాయబడింది. ఆలాగున చేయువాందరికి దేవుడెవరో తెలిసిపోతుందని లేఖనాన్ని బట్టి గ్రహించగలం. దేవుని గూర్చి తెలుసు కున్నవారు దెయ్యపుక్రియలు చేయగలరా? చేయలేరు. కాబట్టి దేవున్నెరగాలంటే పై వాక్యం కొంతమాత్రమే వివరిస్తుంది. ఇది బైబిలు థియరీ. మరికొంత ఎక్కడుందో చూద్దాం.....

*(వచ్చే సంచికలో...)*

పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యతన్న వాక్యాన్ని నెరవేరుస్తూ
**ప్రేమతో చందాలు పంపి క్రైస్తవనాడును బలపరుస్తున్న మీకు మా వందనములు**

**తండ్రియైన దేవునికి, ప్రభువైన యేసుక్రీస్తుకే మహిమ కలుగును గాక!**





*ప్రభువునందు ప్రియులకు!*

**క్రైస్తవ కుటుంబాల నుండి ఇంతకు ముందెన్నడూ రానటువంటి వినూత్న పోకడలతో తెలుగు వారందరి ముందుకు త్వరలో రాబోతుంది "ఆశీర్వాదం" మాస పత్రిక. చదివిన వారందరు ఇంకొ కరికి తెలిపే విధంగా "ఆశీర్వాదం" ఉండాలనే మా ఆశ. మీరంతా సహకరిస్తే అదేమంత పెద్ద విషయం కాదు. అందుకు మీ ప్రార్ధనా సహకారాలు ఎంతైనా అవుసరం. క్రైస్తవలోకం నుండి వస్తున్న అమూల్య మాస పత్రిక "ఆశీర్వాదం" అని మీరు చదివిన తర్వాత చెప్పక మానరు. ఇది నిజం. మా కొరకు ప్రార్ధించండి.**
**దేవునికి స్తోత్రము**

## కె.జాన్‌పీటర్ ప్రసంగాలతో భద్రాచలంలో జరిగింది మత ప్రచారమా?

**సమగ్ర వివరణ వచ్చే సంచికలో...**

## 16నుంచి 'బాబు' 'మీకోసం'




*విజయనగరం:* 'మీకోసం' యాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా పర్యటనకు రానున్నారు. జూన్ 16 నుంచి మూడు రోజులపాటు చంద్రబాబు పర్యటనకు పార్టీ వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి. పార్టీ నాయకులు ఆదివారం మధ్యాహ్నం సమావేశమై ఈవిషయం చర్చించారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పి.అశోక్ గజపతిరాజు, జిల్లా పార్టీ అధ్యక్షుడు యడ్ల రమణమూర్తితోపాటు మరికొందరునేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.జూన్ 13నుంచి మూడు రోజులపాటు విశాఖ జిల్లాలో పర్యటించిన అనంతరం 16న చంద్రబాబు *5లో....*

## అనుకున్నదొక్కటీ..అయ్యినదొక్కటీ...



*హైదరాబాద్ :* తెలంగాణ లో తనకు ఎదురులేదనుకునే టిఆర్ఎస్ ఉప ఎన్నికల్లో ఒక్క సారిగా చతికిలపడింది. దీంతో పార్టీలో అయోమయ పరిస్థితి నెలకొన్నట్టు కని పిస్తుంది. ఒక్క టిఆర్ఎస్ కాదు, ఇతర పార్టీలు



ఊహించని ఫలితాలివి. ఇటు కాంగ్రెసు అటు తెలుగుదేశం కూడా తెలంగాణాలో తమకు అంత అనుకూల స్పందన వస్తుందని ఊహించలేదు. ఇక్కడ వోడింది *2లో....*



**MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)**
**VISAKHAPATNAM**
*Affiliated to Senate of Serampore College (SSC)*

Offers Theological Education under *Vision Natives* ministry and trains Godly leaders to serve their nationals. Medium of study is English. Courses begin on June, 2008. Dedicated men and women above 18 years and qualified with pass in 10 +2 or its equivalent can apply.

**COURSES OFFERED**

| | | |
|---|---|---|
| బ్యాచులర్ ఆఫ్ థియాలజీ (బి.టిహెచ్.) Bachelor of Theology (B.TH) | సిరంపూర్ డిగ్రీ SSC Degree | 4 సంవత రాలు 4 Years |
| గ్రాడ్యుయేట్ ఇన్ థియాలజీ (జి.టిహెచ్.) Graduate in Theology (G.TH) | యమ్‌సిటి డిగ్రీ MCT Degree | 4 సంవత రాలు 4 Years |
| సర్టిఫికేట్ ఇన్ థియాలజీ (సి.టిహెచ్.) Certificate in Theology (C.TH) | యమ్‌సిటి డిప్లోమా MCT Diploma | 3 సంవత రాలు 4 Years |
| ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ డివైనిటి (బి.డి.) Integrated Bachelor of Divinity (B.D.) | సిరంపూర్ డిగ్రీ SSC Degree | 5 సంవత రాలు 4 Years |


For Application & Prospectus send Rs. 75/- M.O or Demand Draft to:
The Director, Master's College of Theology, 5 - 7 Kommadi Road, Madhurawada, Visakhapatnam - 530 041, Andhra Pradesh, South India, Phone : 0891-2739803 & 2526342. e - mail: mctvizag@sify.com.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

## పాస్టర్ ఎం.మోహనరావు (కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ డైరెక్టర్) వారి ఆధ్వర్యంలో

# హోలీ లైఫ్ యూత్ క్యాంప్

## వాక్యోపదేశకులు : మైఖేల్ విజయకుమార్



ప్రార్దనలో...

ఇన్‌సెట్‌లో క్రైస్తవనాయకులు మైఖేల్ విజయ్‌కుమార్ & ఎం.మోహనరావు తదితరులు

***మజ్జివలస, భీమిలి (మండలం) మే 20,21,22 :*** మజ్జివలస విశాఖజిల్లాలో ఓ సాధారణ కుగ్రామం. నేడు అతిపెద్ద క్యాంపస్ కలిగిన ఇంగ్లీషు మీడియం స్కూలున్న గ్రామం. ఆ గ్రామానికి అట్టి సౌకర్యాన్నిచ్చిన వారే పాస్టర్ ఎం. మోహనరావు. మీ పరిచర్యలు ఇటువంటి చోట ప్రారంభించుటకు కారణమేమని ఆయన్నెవరైనా అడిగితే... నేను ఈ పరిసర ప్రాంతీయుడననే జవాబు వినమ్రంగా చెప్తారు. అట్టి కుగ్రామం.... చిన్నపాటి జీవన విధానం ఆయన ఒక నాటిస్థితి. ప్రభువు కృపను బట్టి నేడు అక్కడే ఆ ప్రాంతమందే అత్యున్నత స్థితి. ఇది కేవలం ఆయన ను మహిమ పరచుటకే నాకు ఇవ్వ బడిందేమో అని ప్రభువును గూర్చి ఎదుటివారికి చెప్పే ఆయన నైజం ఎన్నదగిందే. ఇదే విధానం అందరూ అవలంభిస్తే పల్లెటూళ్ళకు మహద్దశ పడుతుందని నాడు ఎందరో తమ అభిప్రాయం వెలిబుచ్చారు. ప్రభు త్వం స్కూళ్ళలో ఇంగ్లీష్ బోధ ప్రవేశ పెట్టాలనుకుంటుంది. ఒక విధంగా చూస్తే పాస్టర్ ఎం.మోహన్‌రావు లాంటి వారివల్ల ఆ పథకాన్ని అక్కడ మొదలు పెట్టినట్లే కన్పిస్తోందంటు న్నారు ఆ పరిసరప్రాంతీయులు. నాడు జరిగిన కార్యక్రమ వివరాల్లోకెళ్తే.... సంఘాల యందున్న యూత్ దేవునిలో బలపడాలన్న కోరికే ఆ ప్రాంగణ మంతా కనిపించింది. మూడు దినాలు అక్కడ హాజరైన వారందరికి తగిన ఏర్పాట్లతో సౌకర్యం కలిగించారు. విశాఖ క్రైస్తవ నాయకులైన పాస్టర్ ఎం.ఎ.పాల్ రెండవ దినం వాక్యమందించారని తెలిసింది. చివరి దినమైన 22 వ తారీఖు ప్రత్యేకమైనదిగా తెలిసింది. అది పాస్టర్ ఎం.మోహనరావు దంప తుల పెండ్లిరోజని ప్రకటించారు. నాడు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మైఖేల్ విజయ కుమార్ (ముఖ్య మంత్రి వై.యస్. బంధువులు & ఒకనాటి ఫ్యాక్షన్ నాయకులు, రాజకీయ నాయకులు) తన సాక్ష్యంతో పాటు వాక్యాని పంచారు. సాతాను లోకంలోనే ఉన్నాడని శక్తిమంతుడని లోకంలో మనం జాగ్రత్తగా ఉండాలి. సాతాను శక్తి మంతుడే గాని దేవుడు సర్వ శక్తిమంతుడని మనం గ్రహించాలి, దేవునిలో ఉండాలి. దేవునిలో బలపడాలంటే.... పక్షిరెక్కల్లో బలముంటే ఎంతసేపైనా ఎగురు నట్లే మనజీవితాల్లో ఒక రెక్కగా ప్రార్ధన మరోరెక్కగా వాక్యముం డాలి. అప్పుడే మనం సాతానుపై విజయ మొందగలమని మైఖేల్ విజయ కుమార్ చెప్పారు. ప్రార్ధన, వాక్యాన్ని గూర్చి వివరిస్తూ రోజులో దశమ భాగం సేపైనా మనం ప్రార్థించాలన్నారు. ఆలాగుననే వాక్యం చదివి గ్రహించాలన్నారు. వాక్యం వలన శక్తి, పరిశుద్ధత, ఆదరణ జ్ఞానం మనలో ప్రవేశిస్తాయని చెప్పారు. కొంత కొంత భక్తి చేసేవారు మనలో కొందరుంటారు. అలాంటి భక్తి దేవుని కిష్టముండదని చెప్పారు. వారు భక్తిలో పడిపోతుంటారని తెలిపారు. అందువల్ల ప్రార్ధనలో ఎక్కువ సేపు గడ పాలన్నారు. దావీదు ఆలాగు ననే బలపడి సాతానును జయించాడని గుర్తు చేసారు. దేవునిలో అంతకంతకు బలపడేవారికి హృదయశుద్ధివస్తుంది. తద్వారా వారు దేవుని చూస్తారు. దేవునిలో బలపడుతున్నకొలది మన చూపు ,మాట,చేతలు పరిశుద్ధ పరచబడ తాయని చెప్పారు మైఖేల్ విజయ కుమార్. ఆయన తన జీవితంలో చిన్న అబద్దం కూడా ఆడనని చెప్పారు. చెడు చూపుచూడనని చెప్పారు. ప్రతిదినం తన హృదయాన్ని పరిశుద్ధపరచుకొనుటకు జాగ్రత్తపడుతుంటా నని చెప్పారు. కొందరైతే ప్రొద్దున లేవగానే పేపరు చదువుతారు. ఇంకొందరు టి.వి. చూస్తారు. బైబిలుకు రెండోస్థానం ఇచ్చి మొదటిస్థానం వాటికిస్తారు. అలాంటి జీవనం గలవారికి మొదటి స్థానమెలా వస్తుంది? అని ప్రశ్నించారు. మనలో ఎవరైనా ముందుగా మహిమ పర్చా ల్సింది దేవుడ్నేనని హితవు పలికారు. మన జీవితాల్లో దేనికైనా దేవుని తర్వాతి స్థానమే ఇవ్వాలన్నారు. మనం లోకం కోసం, మన శరీరావసరతలకొరకు జీవించక దేవుని కోసం జీవించాలన్నారు. మన జీవిత పయణం ఆఖర్లో యేసులా ఇదిగో నా ఆత్మను అప్పగిస్తున్నాను అని చెప్పగలగాలి. శరీరాన్ని మాత్రమే పోషిస్తే ఆత్మకు ఆహారం ఉండదు. దావీదును గూర్చి చూస్తుంటే చిన్న స్థాయినుండి అంతకంతకు క్రమంగా ఎదుగుతూ బలపడ్డాడు. మనము ఆలాగున జీవిస్తే మనకు అట్టి స్థితిని దేవుడిస్తాడు. నా మట్టుకైతే దేవుని రుచి చూస్తూ దినదినం బలపడుతు దేవుని కి దగ్గరౌతూ దేవునియందు ఆనం దిస్తానన్నారు. మీరు ఎలా జీవిస్తారో ఆలోచించుకొండన్నారు. మీరంతా దేవునిలో బలపడాలనే నేడు నేను దేవునికి ప్రార్ధన చేస్తానని చెప్పి కూడిన యవ్వనస్థులకొరకు ప్రార్థించారు మైఖేల్ విజయకుమార్. నాటి కార్యక్రమంలో పాస్టర్ ఎం. మోహన్‌రావు దేవుడ్ని సూర్యునితో పోల్చిచెప్పారు. సూర్యుడెలా లోకాన్ని వెలిగిస్తూ రక్షిస్తుంటాడో ఆ విధంగానే దేవుడు సమస్తాన్ని తన కృపతో భద్ర పరుస్తుంటాడని చెప్పారు. మనలో యధార్ధతుండాలి. అపుడే దేవుడు మన యెడల అనేక మేలులను కల్గిస్తాడు. దేవుని మనం ప్రేమిస్తే ఆరాధిస్తే ఆయనే మనల్ని ఘనపరు స్తాడు. మమ్మల్ని ఆలాగుననే దేవుడు ఘన పర్చాడని పాస్టర్ ఎం. మోహన్‌రావు చెప్పారు. మా దాంపత్య జీవితంలో గడచిన 27 సంవత్స రాలకాలంలో ఆయన మమ్మల్నెంతో మహిమ పరచాడని సాక్ష్యమిచ్చారు. యేసుని ఎరుగక మునుపు మన జీవితాలెలా ఉన్నవో ఎరిగిన తర్వాతెలా ఉన్నవో జాగ్రత్తగా మనకై మనమే పరీక్షించుకోవాలన్నారు పాస్టర్ ఎం. మోహన రావు. ఈ క్యాంపస్ 2 సం॥ నుండి 3 సం॥లోకి అడుగిడుతుంది. అందును బట్టియే ఈ కూటములు జరపించామని చెప్పారు. ఈ మూడు దినాలూ పాల్గొని మీరందరూ ఆశీర్వదించబడ్డారని నమ్ము తున్నామని వినమ్రంగా చెప్పారు. క్యాంపస్ పై ఫ్లోర్ ప్రారంభించినపుడు సభలు మరింత ఘనంగా జరిపించాలని ఆసక్తి ఉందని ప్రార్థించమని పాస్టర్ ఎం.మోహన రావు కోరారు.

హాజరైనా యవ్వనస్థులు



# అనుకున్నదొక్కటీ..

*(మొదటి పేజీ తరువాయి..)*

టిఆర్ఎస్‌యా, లేక తెలంగాణా వాదమా అనే చర్చ మళ్ళీ మొదలు కొచ్చింది. టిఆర్ఎస్ వోడిపోయి నంత మాత్రాన తెలంగాణా వాదం వోడిపో యింది అనుకోలేము. ఒక్క సి.పి.యం. పార్టీ మినహా తెలుగుదేశం, కాంగ్రెసు పార్టీలతో సహా అన్నిపార్టీలు తెలంగాణాకు అనుకూలంగా ఉన్నయంటూనే ఈ ఎన్నికల్లో పోటీకి దిగాయి. ఈ నేపథ్యం లో అందరూ తెలంగాణాకు అనుకూలమే అంటున్నారు కాబట్టి అందరికీ సమానస్థాయి లో గెలిపించారని కొందరు తెలంగాణా వాదులు వ్యాఖ్యాని స్తున్నారు. ఏదిఏమైనా ఈ ఉప ఎన్నికలు ప్రజలు కోరుకున్నవి కావు వారిపై రుద్ద బడ్డాయి. దీనికి కారణం కె.సి.ఆర్, టి.ఆర్.ఎస్.లేనని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అందుకనే ఇష్టంలేని ఎన్నికలలో ప్రజలు టి.ఆర్.ఎస్.ను ఖంగు తినిపించారు. కె.సి.ఆర్.కు కోపం వచ్చినప్పుడల్లా ప్రజలపై ఎన్నికలు రుద్దితే ఎవరు మాత్రం సహించగలరు. తెలంగాణా రాష్ట్రం ప్రజల బలమైన ఆకాంక్ష అయినప్పటికీ కేవలం దానిగురించే మాట్లాడి మిగతా విషయాలు మొత్తం వదిలేస్తామంటే ప్రజలకు అది అంగీకారం కాదు. టి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ నియోజక వర్గాలకు చేసింది పెద్దగా ఏమీలేదనే విమర్శలు ఎదుర్కొన్నారు.తెలంగాణా ప్రజలకే అనేక సమస్యలున్నాయి. నియోజక వర్గాల్లో తాగునీటి సమస్య, ఉపాధి సమస్య, రైతులకు గిట్టుబాటు ధరలు, అణగారిన కులాలవారికి ప్రత్యేక సమస్యలు, విద్య, వైద్యం లాంటి సమస్యలు ఇలా అనేక సమస్యల తక్షణ పరిష్కారం కోసం ఆలోచించకుండా అన్నింటికీ తెలంగాణా రాష్ట్రమే పరిష్కారమంటూ తక్షణ సమస్యలన్నీ గాలికి వదిలేయుటం టి.ఆర్.ఎస్. ఓటమికి మరొక కారణంగా చెప్పవచ్చు. టి.ఆర్.ఎస్. నేతల రాష్ట్ర క్యాబినేట్ లోనూ, కేంద్ర క్యాబినేట్‌లోనూ ఉన్న కాలంలోనైనా కొంతకాకపోయినా కొంతైనా తెలంగాణా అభివృద్ధి గురించి ఆలోచించి ఉంటే ఫలితాలు కొంత మెరుగ్గా ఉండేవి. తెలంగాణా సెంట్‌మెంట్ పేరుతో అలా ప్రవర్తించటం, సొంత ఇంటిలోనే వేరుకుంపట్లు, ఒకవైపు 10 మంది అసమ్మతి ఎమ్మెల్యేలూ, మరోవైపు నరేంద్రతో గొడవ ఎలాగైతేనేం అందరూ కలసి తెలంగాణావాదాన్ని బలహీనపరిచారు. కె.సి.ఆర్. నైతిక బాధ్యతవహించి పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తారనే ఊహాగానాలు ఒకవైపు, అదీ కూడా సానుభూతి పొందటానికి ఒక ఎత్తుగడేనంటూ మరొకవైపు వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఊహించని ఫలితాలు కాంగ్రెసు, టి.డి.పి.లు పొందేసరికి రెట్టింపు ఉత్సాహంతో ఆ రెండు పార్టీల నేతల్లో పొడబూపింది. ఈ రెండుపార్టీలు కలసి టి.ఆర్.ఎస్.ను ఓడించటానికి ఏకమయ్యాయనే వాదనలు ఉండగా లోపాయకారిగా టి.ఆర్.ఎస్.తో పొత్తుపెట్టుకున్నారంటూ కాంగ్రెసు, టి.డి.పి.లు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. అన్ని ఎన్నికల్లో మాదిరిగానే డబ్బు, మద్యం పంపిణీ, చీరలూ, కుక్కర్లు పంపిణీ కాంగ్రెసు, టి.డి.పి, బి.జె.పి. లాంటి పార్టీలు ఇచ్చి ఓటర్లను ప్రలోభపెట్టారనే ఆరోపణలు ఇతర పార్టీల నుంచి వస్తున్నాయి. **(మనభూమి సౌజన్యంతో)**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలయందు గల ప్రియులైన పాఠకులకు, ప్రకటనదారులకు...**

మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్థసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. వీలును బట్టి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్ములను కలుస్తాం. మీరెప్పుడైనా విశాఖ వస్తే ముందుగా ఫోన్‌చేసి కలవగలరు. మీ రాక మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మరువకండి. దూరప్రాంతాలందున్నవారు మీ చందా/ప్రకటన సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపాలని మనవి. క్రైస్తవనాడుకు సహకరించాలనుకుంటున్న వారెవరైనా క్రైస్తవనాడుపేరుతో ఉన్న అకౌంటుకు నగదు జమచేయవచ్చు. మీరే ప్రాంతం వారైనా పర్వాలేదు. జమచేసి మాకు తెలిపితే తగు రశీదు పంపుతాం . ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు, అకౌంటు నెం : 631605 008664. క్రైస్తవనాడును సువార్తా పత్రికగా భావించి ఘనపరుస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం. అది మా బాధ్యతగా భావిస్తున్నాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్థసంవత్సర చందా : రూ. 100-*

పంపవలసిన చిరునామా
Address : Editor, **Christavanaadu,** 17-108, Sanjay Gandhi Colony, Opp. L.V. P.Eye Hospital, Hanumanthuwaka Jn., Visakha- 530040 .
Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513

ఎడిటర్, క్రైస్తవనాడు 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040

* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

ఫోన్స్ : 9346960601,9849134647 9393121588, 9866113513

**గమనిక:** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.

**గమనిక**
✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక




సంపుటి :2 సంచిక :20 జూన్ 1-15, 2008

## చేయాల్సింది ఇంతసులువా?!


క్రైస్తవులు చేయాల్సింది కొందరికి ఎంతో సులువనిపిస్తున్నట్లుంది. వారి సొంత ఆలోచనలలా అన్పింపజేస్తుండవచ్చు. మన సొంత ఆలోచనలు దేవుని చిత్తమా కాదా? అని తప్పక ప్రశ్నించుకోవాలి. లేఖనాలతో అవి ఎంత వరకు ఏకీభవిస్తున్నాయని సరిచూసుకోవాలి. సువార్త, అందలి మర్మములు దేవుని చిత్తప్రకారం లోకానికి తెలియపర్చాల్సి ఉండగా అది చేయని వారనేకులు ఈ మధ్యకాలంలో తమకు తోచినవి చేసి అవి దైవచిత్తమని భావిస్తున్నారు. వాటిలో కొన్ని.... బట్టలు పంచుట, ఒకపూట ఆహారం పెట్టుట, భోజనాలు ఏర్పరచి యవ్వనస్థులు, స్త్రీలు, పాస్టర్లు అను పేర్లతో కూటములు పెట్టుట. ఇటువంటివేవైనా చేయిల్సిందే.బట్టలు పంచుట ఒక పూట ఆహారం పెట్టుట మొదలగునవి వారి జీవితాలకే విధంగా మేలు చేస్తాయి? ఒక సారి ఎవరైనా వాటిని ఇచ్చి వెళ్తే తర్వాత మరొకరి కోసం ఎదురుచూడడం వారికి అలవాటుగా మారదా? ఆలోచించాలి. ఇలా క్రైస్తవేతరుల్లో ఎందరో మనకంటే బాగానే చేస్తున్నారు.వారికి క్రైస్తవులకు తేడా ఏంటి? అలా ఒక సారి ఇచ్చుట వల్ల వారి బ్రతుకులెలా మార్తాయి. అలా అడిగితే ఎందరో అదీచేయట్లేకదా బ్రదర్ అని కొందరు చెప్తుంటారు. వారి జీవితాలకు ఉపయెగపడి తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా సహాయం చేయొచ్చుగా అన్న మరికొందరి అభిప్రాయం ఎంతైనా ఆలోచించదగిందే. చీరలు పంచి, ఆహారం పంచుతూ దేవుని సేవ చేస్తున్నామనుకొను క్రైస్తవులను మన మనేకచోట్లచూస్తుంటాం. అదే క్రైస్తవులు వారు బైబిలుపై వ్రాసిన వివరణలను దేవుడు వారికి బయల్పరచిన సంగతులను తెలియని ఎందరికో తెలియజేయాలన్న సంగతి మరుగునపెడ్తుంటారు. ఇది గొప్ప చోద్యంగా లేఖనాలను ఎరిగిన వారికి కన్పిస్తుంది. యేసుక్రీస్తు ఈ లోకాన ఏమి చేసినట్లు బైబిల్లో వ్రాయబడింది. మనల్ని ఏంచేయమన్నారని చూస్తే సువార్త చేయమనే 'పని' మనకు అప్పగించినట్లు కన్పడుతుంది. ఆ సువార్త ప్రకటించునపుడు ఆయాప్రాంతాల్లోనున్న రోగులను, బీదలను యేసుక్రీస్తు కనికరించారు, స్వస్థపర్చారు. మనమూ ఆలాగుననే కదా చేయాలి. యేసుక్రీస్తు చేసినవేవైనా వారి జీవితాలను సంపూర్ణంగా బలపర్చినవే. మరి మనలో కొందరు చేసిందేమిటి ఒక పూట భోజనం పెట్టుట. ఒకొక్క చీరపంచుట. ఇంతేనా దేవుడు క్రైస్తవులకు చేయమన్నది?! అంతసులువైనవి యేసుక్రీస్తు చెప్పారా అంటే లేఖనాల్ని ఎరిగిన వారెవరైనా కాదనే చెప్తారు. ఇటువంటి వన్నీ "సువార్త" అనే బృహత్తర పనిలో ఒక భాగమేనని గుర్తించుకోవాలి. దేవుడు మనకి బయల్పరచిన సంగతులను అనేకులకు తెఇయపర్చుటకు ఉన్న ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఒకరికి మరొకరు సహకరించుకోవాలి. దేవుని పరిచర్యలకొరకు దేవునిచే మనకివ్వబడిన ధనాన్ని పరిచర్య చేయువారికిచ్చిబలపర్చాలి. అది మరచి కొందరు పరిచర్యలు చేయడమే మరిచిపోయి ఇస్తే ధనమెక్కడ తరిగిపోతుందేమోననే ఆలోచనలతో ఉన్నట్లు కన్పిసుందనే వాదన ఈ మధ్యకాలంలో బలంగా విన్పడుతోంది. అలా అయితే పరిచర్య చేస్తారని నమ్మి వారికిచ్చిన ప్రభువు కోసం వారేమీ చేయని వారిగానే మిగుల్తారు. పరిచర్య చేస్తున్న వారికి సహకరించుటకై వారిని ఒకటికి పదిసార్లు తమ ఇండ్లచుట్టు త్రిప్పుకొనుట పరిచర్యను వెనుకబెట్టుటే. మనమెంత జాగ్రత్తగా కూర్చుకొని ఇల్లంతా నింపుకొన్నా అవి ఇంటిలోనే ఉంటాయి. ఒకనాటికి మన శవమే వరండాలో (వీధిలో) ఉంచబడి అటునుండే అటే స్మశానానికేగుతుంది. ఇటువంటి బోధలెన్నో బోధిస్తుంటాం. లేక వినే ఉంటాం. కాబట్టి సమయముండగానే ప్రభువు మనల్ని నమ్మి మనకప్పగించిన పని నెరవేరుద్దాం. అనేకులకు "ప్రభుమార్గం" తెలుపుతూ మనకై సిద్ధంగా ఉన్న పరలోకాన్ని పొందుటకు ప్రయాసపడదాం.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)



ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635, AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

క్రైస్తవనాడు యాజమాన్యం నుండి మరో అక్షర దైవోపదేశ, సమసమాజ వార్తా మణిహారం.
తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచే రూపకల్పనతో రాబోతున్న అమూల్య మాసపత్రిక




ప్రార్థించండి ! ప్రోత్సహించండి !! దైవ 'ఆశీర్వాదం' పొందండి !!!

## కృతజ్ఞతలు



అడిగిన వెంటనే " క్రైస్తవనాడు " & "ఆశీర్వాదం" కు ప్రత్యేక కార్యాలయాన్నిచ్చిన దేవునికి కృతజ్ఞతాపూర్వక స్తోత్రములు.
ప్రార్థించిన మీ అందరికీ వందనములు.
కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర ప్రతి అవుసరం తీరేట్లు,
ప్రతీ జిల్లాలో ఉపకార్యాలయాలు స్థాపించేట్లు
'కార్యాలయ ప్రారంభోత్సవం' & 'ఆశీర్వాదం మాసపత్రిక' ఆవిష్కరణ కొరకు ప్రార్థించండి.

– వై. కనకరాజు (ఎడిటర్)

## నిన్ను వాడుకొనగలిగిన దేవుడు

*(ముందుబాగం ఏప్రియల్ సంచికలో. కావల్సిన వారు సంప్రదించండి)*

ఈ ప్రపంచంలో ఇప్పుడు ఎక్కడ చూచిన గొప్ప గొప్ప వ్యాపారవేత్తలు ఇంకా ఎందరో గొప్ప పేరు ప్రఖ్యాతలు గలవారు ఆస్తిపరులు ఉన్నారు. మన దేశములోనే అనేకమంది ఇటువంటివారు ఉన్నారు. వీరి వద్ద డబ్బు, పలుకుబడి, అధికారం ఉంది. వీరి వలే నేను కూడా అవ్వాలనుకునే అనేకమంది ఉండకపోలేదు. ఎవరి గురించో ఎందుకు, మీరు కూడా ఎప్పుడైనా అనుకున్నారెమోనని గుర్తుచేసుకోండి. కాని వీటికొసం ప్రాకులాడి ఎందరు వారి జీవితాలను పాడు చేసుకోకుండా ఉన్నారు? ఎందరు ధరి చేరలేని తీరాలకు చేరిపోతున్నారు? పోని ఇవన్నీ సంపాదించిన వారిలో ఎందరు వాటితో తృప్తి చెందుతున్నారు? ఎందరు వాటి ద్వారా సంతోషము పొందుతున్నారు?..... మిత్రమా ఓ మారు యెచించు....

ఒక వేళ మనము కూడా వీరి వలే వాటికోసం ప్రాకులాడుతున్నట్లయితే ఒక దినమున మనము కూడా సంపాదించిన వాటిని చూసి, వీటిని సంపాదించుటలో నేను ఏమిటి సాధించానని అనుకునే స్థితి మనకు వస్తుందేమో. మనము పడిన శ్రమను చూచి వాటిని సంపాదించుటకు చేసిన కార్యములను చూసి...... "ఇవన్నీ నాకు అవసరమా?" అని ఆలోచించే స్థితి వస్తుందేమో. ఆస్థి, అంతస్తు, అధికారం, పలుకుబడి అను వాటిలో చెడు ఉందని నేను అనుటలేదు,లేక వీటిని సంపాదించుట మంచిది కాదని నేను అనుటలేదు. కాని వీటిని సంపాదించుటకు మనుష్యులు తమ సత్క్రియలను విడిచి చెడు మార్గంలో సంపాదించడమో లేక సంపాదించిన తరువాత చెడు మార్గంలోపడిపోవడమో చూస్తున్నాము.అవి మన జీవితంలో ప్రధమ స్థానం పొందవలసిన వికానేకావు, మన జీవితంలో శ్రేష్ఠమైన భాగం వెచ్చించవలసిన కార్యములు అసలే కావు. అవి మిక్కిలి అల్పమైనవి.మనకు పూర్తిగా సంతోషముగాని, సమాధానం గాని ఇచ్చేవి కావు.

అన్నిటి కంటే శ్రేష్టమైనవి, సంవత్సరాలు గతించుకొలది నీ,నా జీవితమును అర్ధవంతముగా చేయు వాటిని గురించి ప్రయాసపడదాం, ఏవి నిత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి పవిత్రమైనవో ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతి గలవో వాటి మీద ధ్యానముంచుదాం. యోగ్యమైన జీవితం, సంతుష్ఠికరమైన జీవితం, ఉపయుక్తమైన జీవితం, విశ్వాసయోగ్యమైన జీవితం వీటన్నిటికంటే ముఖ్యమైనదేమంటే మన జీవితంలో శ్రేష్టమైన భాగమును శ్రేష్టమైన స్థానమును దేవునికి ఇచ్చుట నేర్చుకుందాం. ఇటువంటి జీవితం ప్రతి వ్యక్తికి అవసరమైంది. అది సంపాదించుకోగలిగినప్పుడు మనకు ఏది ఉన్నా లేకున్నా పర్వాలేదు.


యవ్వనస్తులుగా అనేక సార్లు వ్యర్ధమైన వాటిని గూర్చి మన జీవితాన్నే వృధాచేసుకుంటుంటాము. జీవితం వ్యర్ధమైపోతుందని గ్రహించేలోపే, తిరిగి రాలేనంతటి దూర తీరాలను చేరిపోతున్నటువంటి వారెందరి గురించో రోజూ మనం వింటున్నాము. ఊహించని పరిస్థితులలో చిక్కుకొని పోతున్నవారిని మనం దినదినం చూస్తున్నాము. మన జీవితంలో దేవుడిచ్చిన అవకాశములను సరైన రీతిలో ఉపయెగించుకుందాము. నీవు తిరిగి రాలేనటువంటి పరిస్థితులలోనికి వెళ్ళి బాధపడేకంటే ముందుగానే నిశ్చయమైన వాటిని గూర్చి వెదకడం నేర్చుకోవాలి.

నీవు ఒకవేళ ఇప్పటికే అటువంటి పరిస్థితులలో చిక్కుకొని ఏమి చెయ్యాలో తోచని స్థితిలో అగమ్యగోచరమైన జీవితాన్ని అనుభవిస్తున్నావా? ఎవ్వరూ సహాయం చేయలేని స్థితిలో, ఎవ్వని సహాయమునకు నోచుకోని స్థితిలో ఉన్నట్లయితే నిరాశ, నిస్పృహలో నీవు జీవిస్తున్నట్లు, నీవు భావిస్తున్నట్లైతే ఇది నీకు ఆఖరిమెట్టు కాదు. దేవుని ప్రేమ నుండి, ఆయన అద్భుతమైన కృప నుండి నీవు ఎంతో దూరం పారిపోలేవు, తప్పిపోయిన తన కుమారుని గూర్చి ఓ తండ్రి ఏ విధంగా ఎదురు చూస్తాడో అదే విధంగా నీ కొరకు దేవుడు ఎదురుచూస్తున్నాడు. నీవు తన తట్టుతిరుగుతావని చూస్తున్నాడు. నిన్ను తన కుమారునిగా, తన కుమార్తెగా, తన రాజ్యవారసునిగా, వారసురాలిగా చేసుకొను ఆయన ఇష్టపడుతున్నాడు.

**"మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి మనపాపములకు ప్రాయచిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను. దీని వలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్షపరచబడెను"-1యోహాను 4 : 10**

నిన్ను ప్రేమించి నీ కొరకు రక్తం కార్చి, తన ప్రాణం పెట్టిన యేసయ్యను నీ హృదయంలోకి ఆహ్వానించు. నీ పరిస్థితుల నువిడిచి-ప్రేమించే దేవుని హత్తుకొనుటకు నీవు సిద్ధమేనా? యోచించు.......

**ఇట్టి ఆధ్యాత్మిక రచనలున్న "రాయబారి" ద్విమాసపత్రికకై సంప్రదించండి:
పాస్టర్ ఎమ్. సుభాకర్ 0891-2513370**



బ్రదర్ ఎమ్. సధీర్ కుమార్

✶ దేవుని అడుగనందున మీకేమియు దొరుకదు. మీరడిగినను "మీ భోగముల నిమిత్తం వినియోగించుటకై" "దురుద్దేశముతో" అడుగుదురు గనుక మీకేమియు దొరుకుటలేదు.

## సాంస్థాధిపతులు, సేవకులు, విశ్వాసులు ఎవరైనా సరే

# ప్రభువైన యేసుక్రీస్తును ప్రేమించుటిలాగేనా?

ఆంధ్రా అంతటా ప్రముఖంగా కొందరిని గూర్చి వినబడేమాటలేఇవి!ఇంతకు మించి మీరు వినుంటే మాకు తెలియజేయండి ప్రచురిస్తాం

**సంస్థాధిపతులు :** ❑ భోజనాలున్నాయి. ❑ ట్రావెల్ ఇస్తాం. ❑ అప్పులు తీరుస్తాం. ❑ చర్చిలుకడతాం ❑ పిల్లల్ని చదివిస్తాం ❑ ఆరోగ్యభద్రతనిస్తాం ❑ ఎన్నోవిధాల సాయపడతాం ❑ ముందుగా మాసంస్థలో సభ్యులై సభ్యత్వ రుసుము(?) చెల్లించండి. ❑ ఇంకేసంస్థ వారి యొద్దకు వెళ్ళకూడదు

**కాపర్లు :** ❑ భోజనాలున్నాయా ❑ట్రావెల్ ఇస్తారా ❑ భవిష్యత్తులో వీరి వల్ల ఉపయోగముంటుందా ❑ ఎంతవరకు ఎవర్నివాడుకోవాలి ❑ విశ్వాసుల్లో ధనవంతుల్ని ఎలా బుజ్జగించాలి ❑ 'తమ' బ్రతుకుల్ని 'లోకంలో' ఎలా స్థిరపర్చుకోవాలి. ❑ దొంగ ఏడ్పులు బహుచక్కగా ఏడుస్తారు. ధనవంతుల్ని ఆ ఏడుపుతో పడగొట్టి తమ పబ్బం గడుపుకుంటారు.

**విశ్వాసులు :** ❑ మమ్మల్ని పట్టించుకోరు ❑ మీటింగులు తదితర విషయాల్లో మా అవసరం వీరికుంటుంది. తరువాత మరి కనబడరు ❑ ఇదిగో ఇస్తాం అంటూ సంవత్సరాల తరబడి వారిండ్ల చుట్టూత్రిప్పుకుంటారు. ❑ మాచే మెంబరు షిప్పు కట్టిస్తారు. తరువాత మరి పలకరు ❑ వారి అవసరానికి బస్సులు వేసి తీసుకెళ్తారు ❑ మా అవసరానికి బస్సు టిక్కెట్టుకు కూడా చిల్లరివ్వరు. ❑ వారిని వారి కుటుంబస్థుల్ని తెగపొగిడించుకుంటారు. అందుకే మేము పనికొస్తాం.

***ప్రభువునందు ప్రియులకు!*** *పైవిషయాలను ఆసాంతం చదివారనుకుంటాను. ఇంతకుమించిన మాటలు కూడా మీరు వినే ఉండొచ్చు. ఇటువంటి ఉద్దేశాలున్నవారు దేవుని ప్రేమించగలరా? ఆలోచించాలి! ఇట్టి వారిలో పాతకులైన మీలో ఎవరైనా ఉంటే? సరిచేసుకోవాలి. ప్రభువును వేడాలి. ఆయన మన విజ్ఞాపన వినే దేవుడు. మన బ్రతుకుల్ని గొప్పగా మలిచి ఎందరికో సాక్ష్యంగా చూపే దేవుడు. అట్టి ధన్యత క్రైస్తవులమైన మనందరం పొందుటకు సులువైన అవకాశం యేసుక్రీస్తు నామమే. బైబిలునందున్న లేఖనాలే. దేవునివైపు చూడండి. దైవకార్యాలయందు ఆసక్తికలిగి చేయండి. అవే మనకు మహిమ తెస్తాయి. ఒకరియందు ఒకరు లోకాశలతో బ్రతికితే ఆయాసమే. ఒకరిని గూర్చి మరొకరు దేవాసక్తితో జీవిస్తే మనకంటే ఘనులెవరుంటారు?! యేసు దేవునికి మాదిరి, పౌలు క్రీస్తుకు మాదిరి, మనం వారికి మాదిరిగా జీవించాలావద్దా? ఆలోచించండి! పౌలుకు మనం మాదిరి, మనం మన తదనంతర తరాలకు మాదిరి. అదే క్రైస్తవజీవన విధానం కావాలి. మన నినాదమదేకావాలి. అట్టి ధన్యతలోనే మనమున్నాం. అయితే కొందరు అట్టి ధన్యతను కానలేకున్నారనిపిస్తుంది. ప్రభువు వారికా సహాయం దయచేయును గాక! లోకాశలు అధోగతికి నిలయాలు. దైవాసక్తి మనల్ని దేవాలయంగా మారుస్తుంది. శరీరమనే దేవాలయాన్ని సాక్ష్యంగా లోకానికి చూపుటకు దేవుడే మనయందు నివసించి సంచరిస్తాడు. ఇదెంత గొప్పధన్యతో కదా! దేవుడే మనయందుంటే మనకేమి కొదువ? అంతటా అన్నిటా సమృద్ధే-ఆమెన్ (ఆలాగు కలుగు గాక)*

*-ఎడిటర్*

✶ యెహోవా కొరకు కనిపెట్టుకొని యండుము. ఆయన "మార్గము" ననుసరించుము. భూమిని స్వతంత్రించుకొనునట్లు ఆయన నిన్ను హెచ్చించును.

# ఆరాధనామూర్తి

**-జాషువా గూటం**
చర్చ్ ఆఫ్ క్రైస్ట్, కాకినాడ.

*(గతసంచిక తరువాయి....)*

నీ పొరుగు వానిని దేవునివలె నెంచుచు, నీవు అతనికి చేయు సేవను ఉదాహరణ కొరకు ఊహించుము. నీ సాటి మానవుడే దేవుడయిన యెడల అతడు చేయు పనులలో నీవు చేయరాని వేమి? జీవితస్థాయిలో అతడు నీకంటె మిన్నయైన వాడా? కాదు. అతడు నీతో సాటియైనవాడే గదా? అయితే అట్టివానిని కూడ మనము దేవుడని పూజింపరాదు. ఒకసారి కొర్నేలియను భక్తిపరుడు అపొస్తలుడైన పేతురు నారాధింప మొదలిడిన సంగతి బైబిలునందొకటి వ్రాయబడి యున్నది. పేతురు దేవునిచే ఏర్పరచుకొనబడినవాడని అతడెరుగును. రక్షకుడైన యేసుక్రీస్తును గూర్చి మరింత విపులముగ వినునట్లు కొర్నేలి దేవుని దూత ఆజ్ఞానుసారముగ పేతురును తన యింటికి పిలిపించెను. అయితే పేతురు అతని యింటికి రాగానే కొర్నేలీ తనకున్న గౌరవమును మిన్నగా ప్రకటింపనెంచి అతని పాదములపై పడెను. అయితే పేతురు పరిశుద్ధాత్మ ద్వారా "లేచి నిలువుము, నేను కూడ నరుడనే" అని పలికెను. ఇంకొకమాటలో మానవుడు సాటి మానవుని ఆరాధించుటను దేవుడు ఖండించెనని మనము గ్రహించుకొనవలసి యున్నది ( అపొ.కా.10:26)పైన చెప్పుకొనిన మూడింటిని మనము ఆరాధింపరాని యెడల, దేవుని దూతలను ఆరాధింపవచ్చునా? అపొస్తలుడైన యోహాను ఒకమారు దేవునిదూతను పూజించుచు నమస్కరింప మొదలిడగా, అతడు తిరస్కరింప బడెను. ఈ విషయమై యోహాను ఇట్లు వ్రాయు చున్నాడు. "యోహానను నేను ఈ సంగతులను వినినవాడను, చూచినవాడను. నేను విని చూచినప్పుడు వాటిని నాకు చూపుచున్న దూతపాదముల యెదుట నమస్కారము చేయుటకు సాగిలపడగా, అతడు వద్దు సుమీ, నేను నీతోను, ప్రవక్తలైన నీ సహోదరులతోను ఈ గ్రంథమందున్న వాక్యములను గైకొను వారితోను సహదాసుడను. దేవునికే నమస్కారము చేయుమని చెప్పెను" (ప్రక 22:8,9). అలాగని మనము సాతానుని సేవింపరాదండి సాతానుడు దైవ వ్యతిరేకి. దేవుని కుమారుడైన యేసుక్రీస్తుపై తన అస్త్రముల నతడు ప్రయోగింపయత్నించె నొకసారి. అయితే "సాతానా, పొమ్ము. ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడియున్నదని " చెప్పి క్రీస్తు వానిని ఖండించెను (మత్త 4:10) ఇంతవరకును మానవులు ఆరాధించు ఆయా సంగతులను మనము పరిశీలించి యుంటిమి. ప్రభువైన దేవుని తప్ప మరి ఎవనిని మనము పూజించి, సేవింపరాదని నేర్చుకొంటిమి. దైవ మానవ సృష్టములను కాని, సాటి మానవుని కాని, దేవదూతనుకాని, చివరకు సాతానుని కాని మనము ఆరాధించరాదని గ్రహించితిమి. అయితే బైబిలు బయలుపరచు దేవుడు ఏమి పలుకుచున్నాడో ఇప్పుడు విందము. నిర్గమకాండము 20 వ అధ్యాయము 2వ వచనము నుండి 6వ వచనము వరకు చదువుదము. "నీ దేవుడైన యెహోవాను నేనే... నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. పైన ఆకాశమందేగాని, క్రింద భూమియందే గాని, భూమి క్రింద నీళ్ళయందేగాని యుండుదేని రూపమునయినను, విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు. ఏలయనగా నీ దేవుడైన యెహోవానగు నేను రోషము గల దేవుడను, నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీది రప్పించుచు, నన్ను ప్రేమించి, నా ఆజ్ఞలను గైకొనువారిని వెయ్యి తరముల వరకు కరుణించువాడనై యున్నాను". పరమందున్న అట్టి నిజదేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెనని ఆయన మనకు బోధించెను. నిజానికి బైబిలు బయలుపరచు దేవుడు నిజమైనవాడే. "దేవతలనబడిన వారును ప్రభువు లనబడిన వారును అనేకులున్నారు. మనకు ఒక్కడే దేవుడున్నాడు. అయితే అందరియందు ఈ జ్ఞానము లేదని" పరిశుద్ధాత్ముడు పౌలు ద్వారా పలికెను (1కొరింధి 8:5-7). సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవమని యేసుక్రీస్తు చెప్పెను (యోహా.17 :3)

గనుక ప్రియమిత్రుడా! నీ ఆరాధనమూర్తి యెట్టివాడు? ఆయన సజీవుడైన దేవుడా? కానియెడల నీవు తప్పక బైబిలు గ్రంథమును పఠించుము. నీవు దేవుని నారాధించుచున్న యెడల, ఆ దేవుడు బైబిలు చెప్పునట్టి సజీవుడైన దేవుడు కానియెడల, నీ ఆరాధన వ్యర్థమని గ్రహించుము. ఇదియే నా ప్రేమ పూర్వకమైన హెచ్చరిక!

(ఇంకావుంది)

బ్రదర్ **జోసఫ్ అబ్దుల్** ఆధ్వర్యంలో....

## సర్వజనులకు రక్షకుని ప్రార్ధన శిబిరము

మీ ప్రార్ధనావుసరతలకు సంప్రదించండి.

హైస్కూల్ రోడ్డు, బొమ్మన ఎదురుగా, గాజువాక, విశాఖ -26

ఫోన్స్ : 0981-6457686, 6460584






**లోకోక్తులు**

❀ బంగారాన్ని గాని గంధాన్ని గాని ఏం చేసిన వాటి గుణం మారదు. అదే విధంగా ఉత్తముడికి ఎన్ని కష్టాలు వచ్చినా అతని ఉత్తమ గుణం మారదు. -జవహర్‌లాల్ నెహ్రూ

❀ సుగుణమే జ్ఞానం - సోక్రటీస్

❀ ఈ ప్రపంచంలో మంచి ఆలోచన అన్నింటిని మించిన ప్రయోజనాలందించే కార్య శక్తి

## NAME OF GOD 4

| Name of God | Meaning | Reference | Significane |
|---|---|---|---|
| Yahweh Elohe Yisrael | Lord God of Israel | Judgee 5:3<br>Psalm 59:5<br>Isaiah 17:6<br>Zephaniah 2:9 | He is the God of the nation. |
| Yahweh Shalom | The Lord is | Judges 6:24 | God gives us peace so we need not fear |


బ్రదర్ షాలేమ్ ఇశ్రాయేలు

✶ *ఇట్టి తెలివి నాకు మించినది అది అగోచరము అది నాకందదు.*

## సంపూర్ణ వివరాలు రాబోవు సంచికల్లో

క్రైస్తవులు ఇతరుల గ్రంధాలను, వాటియందున్న వాటిని క్రీస్తుకు సారూప్యంగా భావించవచ్చా? భావించి భోదించవచ్చా? భోదించువారుంటే వారు మత కల్లోలాను సృష్టించువారని మిగిలిన వారు తలంచవచ్చా? ఇతరుల గ్రంధాలను గూర్చి విమర్శించుటైనా, వాటిని బైబిలుతో సరిపోల్చుటైనా అన్యాయం కాదా? అలా పోల్చువారు మతసామరస్యానికి, ప్రేమే ఆయుధంగా కలిగిన క్రైస్తవానికి ముప్పు తెచ్చువారుకారా? మెదలగు అనేక ప్రశ్నలకు సంచలనాత్మక సమాధానాలు, ఆధ్యాత్మిక సంచలనాలకు మారుపేరైనా మీ క్రైస్తవనాడులో త్వరలో వస్తాయి ప్రార్ధించండి! మీ సందేహాలను కూడా సంధించండి. తగు సమాధానం పొందండి.

**చదవండి! చదివించడి!!**

**ఆధ్యాత్మింకగా "బైబిలు" ద్వారా "క్రీస్తులో" బలపడండి. దైవాశీర్వాదాలు పొందండి.**

**మీకు తెలుసా?**

❊ నోబుల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు విశ్వకవి రవింద్రనాధ్ ఠాగూర్. 1913లో ఈయన రచించిన "గీతాంజలి'కి లభించింది

❊ మదర్ థెరిస్సా 1910లో యుగోస్లావియాలో జన్మించింది. 1948లో భారత పౌరసత్వం తీసుకున్నది. 1979లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఈమె పూర్తి పేరు ఆగ్నస్ గోయన్‌స్కా బొజాక్షు

**చందాలు పంపే సమయం ఇప్పుడే పంపి క్రైసవనాడును బలపరండి**

## న్యూస్ మేటర్ చదివేటప్పుడు

# మినిస్ట్రీల అధిపతులు & నాయకులు ఇది గమనించాలి!

*ప్రభువునందు ప్రియులకు,*

క్రైస్తవనాడులో వ్రాయబడుచున్న వివరణలకు సంబంధించిన రాతల్లో ఎవరిని గూర్చైన మర్యాద కనబడుతుంది. అయితే గ్రహింపులేని వారు వాటిని దోషాలుగా భావిస్తున్నారని తెలుస్తోంది. ఆలాగైతే అది వారి అవగాహనా లోపమేగాని క్రైస్తవనాడు వివరణల్లో దోషం కాదని తెలియజేస్తున్నాం. మా వివరణ.. మా శైలి... ఎంతో చక్కగా హృదయాన్ని తాకుతోందని ఆంధ్రా అంతటి నుండి ఎందరో కితాబిస్తున్నారు వారికి మా కృతజ్ఞతలు.అతి మర్యాదలకు అలవాటు పడినవారికే మా వివరణలో మర్యాద తక్కువైందని అన్పించవచ్చు! ఏదైనా అడ్వర్టైజ్ మెంట్ వేసినపుడు వారికి సంబంధించిన వారు "అతిమర్యాద" పాటిస్తారు. అదే 'న్యూస్ మేటర్' వ్రాసినపుడు 'అతిమర్యాద' పదాలు వాడుట ఎక్కడా కానరాదు. అందువల్ల క్రైస్తవనాయకులైనా మరెవరైనా పేపరు చదువునపుడు అది అడ్వర్టైజ్‌మెంటా లేక న్యూస్‌మేటరా అని తప్పక చూడాలి.

*ఉదాహరణగా.....*

అడ్వర్టైజ్‌మెంట్‌లో ఎవరిని గూర్చైనా వ్రాయునప్పుడు మన నాయకులు "రెవ. డా. జాన్‌వెస్లీ గారిచే ప్రారంభోత్సవం జరుగును " అని ఉన్నదనుకోండి. అదే న్యూస్‌మేటరైతే "ప్రముఖ క్రైస్తవనాయకులు జాన్‌వెస్లీ ప్రారంభిస్తారు" అని వ్రాస్తాం. రచయితలు ఎవరి శైలిని బట్టి వారు వ్రాస్తారు. అయితే ఇక్కడ పేరుచివరన 'గారు' వాడకపోతే వారిని ఏకవచనంతో సంభోదించినట్టా? అట్లనరాదు సుమా!

ఇక్కడ "క్రైస్తవనాయకులు" అనే మర్యాద పూర్వక పదం పేరుకు ముందే వాడబడింది. అక్కడ "నాయకుడు" అని ఏకవచనం వాడబడలేదు. అలాగే వచనం చివర్లో "ప్రారంభిస్తారు" అని వ్రాస్తే మర్యాదిచ్చినట్లే "ప్రారంభిస్తాడు" అని వ్రాస్తే ఏకవచనం వాడినట్లు. కాబట్టి పత్రికల్లో వాడే చెప్పారు, చేస్తారు, చూస్తారు, మొదలగు పదాలు మర్యాదకు సూచికలు. "చెప్పాడు, చేస్తాడు, చూస్తాడు" అని వ్రాసే ఏక వచన ప్రయోగాలు అమర్యాదగా కన్పడతాయి కాబట్టి సాధారణంగా వాడరు.

ఈ మధ్యకాలంలో మేము వ్రాసిన ఒక వివరణ ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారిని అలరించగా దానికి సంబంధించిన వారికి కించిత్ బాధ కల్గించినట్లు వినికిడి. న్యూస్ మేటర్ చదివే విధానంలో అవగాహన లోపం వల్ల ఆవివరణను వారు సరిగా గ్రహించలేదని మాకు తోచింది. ఇదే విధంగా ఇంకెవరైనా న్యూస్ మేటర్ చదివేటప్పుడు అలా భావించుటకు అవకాశముండొచ్చు అనే ఉద్దేశ్యంతో ఈ వివరణ ఇచ్చాం. క్రైస్తవనాడు ఎవరి పరిచర్యా వివరాలు వ్రాసినా అవి చదివిన మరేనుకులు పురిగొల్పబడి అటువంటి కార్యాలు క్రీస్తుమహిమకొరకై మరెక్కువ చెయ్యాలని ఆశిస్తుంది. అది క్రైస్తవనాడు మొదటి నుండి పాటిస్తున్న ఒరవడి.ఎందుకంటే మన ప్రభువైన యేసుక్రీస్తు ఆనాడు చేసిన సేవ అప్పటివారిచే వ్రాయబడి బైబిలుగా మనకు ఇవ్వబడింది. మనం క్రైస్తవులం అయ్యామంటే ఆయా రచనలే కారణం. అట్టి విధంగానే దేవుని మహిమ ఘనతా ప్రభావములు లోకానికి తెలియజేయుటకు సహోదరులు చేసే సేవలు క్రైస్తవనాడు ప్రచురిస్తుంది. ఇట్టి ధన్యతను మాకుటుంబానికి, మాజతపనివారలకు ఇచ్చిన దేవునికి స్తోత్రము.



ప్రియులారా! మాకొరకు మా పరిచర్యలకొరకు రాబోవు "ఆశీర్వాదం మాసపత్రిక" ఆవిష్కరణ కొరకు ప్రతేక కార్యలయం కొరకు మీ మీ ప్రార్ధనలలో గుర్తుంచుకుంటారు కదూ...

క్రీస్తు ప్రేమలో ...
వై. కనకరాజు,

---

త్వరలో

## అనాథలను అక్కున చేర్చుకొనే
## సిస్టర్ **విజయ చిత్రాంజన్**
## సేవాజీవితం.... ఎందరికో మాదిరి!



---

**లోకోక్తులు**

❀ ఒక మంచి మనిషి జీవితంలో ఉత్తమమైన పార్శ్వం ఏదంటే- అతడు ప్రదర్శించిన దయ , ప్రేమ గురించి అతి తక్కువగా తలుచుకున్న సమయమే. -విలియం వర్డ్స్‌వర్త్

❀ కుటుంబంకోసం త్యాగం చేసేవాడు ఉన్నతుడైతే, దేశంకోసం త్యాగంచేసేవాడు మహాత్ముడవుతాడు -మహాత్మాగాంధీ

❀ ఇంత సుదీర్ఘమైన చరిత్రను చూసి మనం నేర్చుకున్న దేమిటంటే, చరిత్ర నుంచి మానవుడు ఏమీ నేర్చుకోలేదనే హెగెల్ చెప్పడం నిజంగా వాస్తవం. -జార్జ్ బెర్నార్డ్‌షా

---

# క్రీస్తు విరోధులు వీరుకారా?

❑ ఒకనాడు అనామకులు ❑ నేడు కోటీశ్వర్లు ❑ సేవకు సహకరించరు ❑ చెప్పేది ఒకటి చేసేది ఇంకొకటి ❑ ఉద్యోగ, వ్యాపారాల వల్ల వచ్చింది కాదీసొమ్ము ❑ ఆయాచింతంగా విదేశీయుల్చిన 'దానం' ❑ వారిచ్చింది క్రీస్తు పరిచర్యకొరకు ❑ వీరికివీరి పిల్లల పిల్లలవరకు తరగని ఆస్తులుగా అవిమారినవైనం ❑ చలువరాతి మేడలు, ఏ.సి.రూములు, విలాసవంతమైన కార్లు వీరిసొంతం ❑ ఎండాలకాలంలో (ఎండవేడిమికి తాళలేక?) విదేశీపర్యటనలు ❑ ఎవరికైనా సహకరిస్తే ఆయాచితంగా ప్రభువు తన పని చేస్తారని నమ్మి ఇచ్చి ధనం తరిగిపోతుందని వీరిభయం.

**ఆంధ్రా అంతటా విశ్వాసులేమి, చిరు కాపర్లేమి అనుకునే పై మాటలకు**

**సంపూర్ణ వివరణలు రాబోవు సంచికల్లో.....**

---

# 16నుంచి 'బాబు' 'మీకోసం'

*( మొదటిపేజీ తరువాయి.....)*



విజయనగరం జిల్లాకు రానున్నారు. అవసరాన్నిబట్టి ఈ కార్యక్రమాన్ని పొడిగిస్తామని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. చంద్రబాబునాయుడు పర్యటించే మార్గాన్ని ఖరారు చేసేందుకు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలతో అశోక్‌గజపతిరాజు చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు పర్యటన షెడ్యూల్‌తోపాటు, మార్గాన్ని ఖరారు చేసే పనిలో ఉన్నామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గద్దె బాబూరావు, కోళ్ళ అప్పలనాయుడు, డివిజి శంకరరావు, శంబంగి చినప్పలనాయుడు, ద్వారపురెడ్డి జగదీష్, శోభా హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

*(మాతృభూమి సౌజన్యంతో)*

---

# తెలుసుకుందాం!

### సైన్స్

❖ కొన్ని యుగాలుగా మనిషికంటున్న స్వప్నం చంద్రుని మీద కాలు మోపడం. ఈ అద్భుతం 1969 జూలై 21 న సాధ్యమైంది.
❖ అక్టోబర్ 4, 1957 న సోవియట్ యూనియన్ అంతరిక్షంలోకి తొలి బుల్లి కృత్రిమ ఉపగ్రహం "స్పుత్నిక్" ప్రయోగించింది.
❖ నవంబర్ 4, 1957న "లైకా" అనే కుక్కతో రష్యా స్పుత్నిక్ -2ను ప్రయోగించింది.
❖ జనవరి 31, 1958న అమెరికా ఎక్స్‌ప్లోరర్-1ని ప్రయోగించటంతో అమెరికా రోదసీయానం ప్రారంభమైంది.

### ప్రపంచం

❖ కరేబియన్ సముద్రం 1,943,000 చ.కి.మీ.విస్తీర్ణం, 2,400మీ. లోతు కలిగి ఉంటుంది.
❖ మధ్యధరా సముద్రం 2,965,000 చ.కి.మీ.విస్తీర్ణం, 1,485 మీ. లోతు కలిగి ఉంటుంది.
❖ బేరింగ్ సముద్రం 2,274,180 చ.కి.మీ.విస్తీర్ణం, 1,400మీ. లోతు కలిగి ఉంటుంది.
❖ మెక్సికో సముద్రం 1,813,000 చ.కి.మీ.విస్తీర్ణం, 1,500మీ. లోతు కలిగి ఉంటుంది.

### చరిత్ర


| | |
|---|---|
| ❖ క్రీస్తు శకం 78 | : శక యుగారంభం. |
| ❖ క్రీస్తుశకం 28-225 | : కుషాణుల పాలన. |
| ❖ క్రీస్తుశకం 120 | : కనిష్కుని పాలన. |
| ❖ క్రీస్తుశకం 319-20 | : గుప్త సామ్రాజ్య ప్రారంభం. |
| ❖ క్రీస్తుశకం 330 -374 | : సముద్ర గుప్తుని పరిపాలన. |
| ❖ క్రీస్తుశకం 375-415 | : రెండవ చంద్రగుప్తుని పాలన. |
| ❖ క్రీస్తుశకం 380 | : విక్రమాదిత్యుని పరిపాలన. |
| ❖ క్రీస్తుశకం 405 - 411 | : చైనా యాత్రికుడు ఫాహియాన్ భారతయాత్ర. |

### జి.కె.

❖ అత్యంత పెద్ద రాష్ట్రం (విశాలమయినది) - రాజస్థాన్
❖ అత్యంత పెద్ద నగరం - వైశాల్యంలో కలకత్తా ; జనాభాలో ముంబాయి.
❖ అత్యంత వర్షపాతం గల ప్రదేశం - మేఘాలయ రాష్ట్రములోని మాసినరామ్.
❖ అత్యంత విశాలమైన కొలను - కాశ్మీర్‌లోని ఉలార్ కొలను.
❖ సాహిత్యంలో అత్యంత విలువైన బహుమతి - జ్ఞాన్‌పీట్ అవార్డు.
❖ ప్రపంచంలోకెల్లా అత్యంత రద్దీగల బ్రిడ్జి - హౌరా బ్రిడ్జి

---

## పాస్టర్ ముసుగులో మోసగాడు



ఇతడెక్కడ కనబడినా దగ్గర్లోనున్న పోలీసు వారికి అప్పగించండి. క్రైస్తవనాడుకు తెలియపర్చండి. ఇతగాడి విషయమై విశాఖలో పోలీసు దృష్టికి తీసుకెళ్ళడమైనది. (పూర్తి వివరాలు 1-15 క్రైస్తవనాడు సంచికలో ఇవ్వబడ్డాయి)

---

**FREE BIBLE BOOKS**

**WRITE / SMS TODAY**

S.VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.

Phone: 0883-2463541
Cell : 9346952065

# ZION MINISTERIAL INSTITUTE

**VISION AND PURPOSE**

The vision and purpose of ZMI is to impart to its students the Life-transforming truths of the Word of God, for when we know the truth, the truth will make us free (John 8:32)

*ACADEMIC PROGRESS*

**Zion Ministerial Institute offers Three Theological Programs**

- Certificate of theology
- Diploma of Theology
- Bachelor of theology

ZION MINISTERIAL INSTITUTE

ZMI is accredited with the American Accrediting Association of theological Institutions, and works with cooperation with several Organizations, Schools, and Churches around the World.We currently have affiliated Schools almost in every continent of the World. We are constantly expanding as the Lord continues to enlarge the borders of zion. Now another addition in visakhapatnam, Andhara Pradesh, S.India in Association with christ's church

REGISTERING WITH ZMI TODAY WILL GET YOU......

On your way to receiving a first class, Christian education!

Involved in a state-of-the-art Education Program that will satisfy your Hunger and thirst for God's Word and allow you to study and prepare for excellency in Effectual Christian Service!

Enrolled in a progra m that will impart the truths of the Holy Scriptures to you through the courses that are anointed, Bible based, and Life Changing!

***Register Today!***

To obtain Prospectus and Application or for more information, please contact:

ZION MINISTERIAL INSTITUTE
NEW COVENANT KEEPERS
**Christ's church**
**50-50-36 T.P.T Colony**
**VISAKHAPATNAM-530013**
**A.P., INDIA**
**Phone: 0891-553219**

RISE TO THE NEW HEIGHTS THROUGH..

ZION



**ZION MINISTERIAL INSTITUTE**
*VISAKHAPATNAM, INDIA*

"And Ye Shall Know The Truth, And The Truth Shall Make You Free"



# ప్రార్థనా యోధులు సంప్రదించండి

**WANTED PRAYER**

**CO-ORDINATORS ANDPRAYER WARRIORS (Bro's & Sisters)**

**For OUR PRAYER TOWER**

**CONTACT**
**SNEHA MEMORIAL MINISTRIES**
**HIG-57, VIKAS NAGAR, B.C.ROAD, GAJUWAKA VISAKHAPATNAM.**
**PH: 0891-2516091**


**బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన**

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

*(గత సంచిక తరువాయి....)*

ఆయన తన తండ్రిని మహిమ పర్చుటకు అడిగెను. ప్రభువైన యేసు యొక్క ప్రార్థన ఏమంటే -"తండ్రి నా గడియ వచ్చియున్నది. నీ కుమారుడు నిన్ను మహిమపర్చునట్లు నీ కుమారుని మహిమ పర్చుము. నీవు నీ కుమారునికిచ్చిన వారినందరినీ ఆయన నిత్యజీవమనుగ్రహించునట్లు సర్వశరీరులమీదను ఆయనకధికార మిచ్చితివి. అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును నీవు పంపిన యేసు క్రీసును ఎరుగుటయే నిత్య జీవము. చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమ పర్చితిని."- (యోహాను 17:5) పునరుత్థానుడైన యేసును గూర్చి అపో.. పేతురు కూడ ఈ విధంగా చెప్పెను. - "మీరు మ్రానున వ్రేలాడదీసి సంహరించిన యేసును మన పితరుల దేవుడు లేపెను. ఇశ్రాయేలునకు మారు మనస్సును పాపక్షమాపణను దయ చేయుటకై దేవుడాయనను అధిపతిని గాను రక్షకునిగాను తన దక్షిణ హస్తబలము చేత హెచ్చించియున్నాడు." (అ.కా. 5:30-31)- ప్రార్థనకు జవాబివ్వటానికి ఏఏ విధులు నిర్వహించాలో వాటన్నిటిని ఆయన నెరవేర్చాడు కనుక యేసు చేసిన ప్రతి ప్రార్థనకకు దేవుడు జవాబు దయచేసెను.

ఎనిమిదవది ప్రభువైన యేసు సంఘమును గుర్చి ప్రార్థన చేసెను. ఆయన ఈ విధంగా ప్రార్థించెను. - "వారికి నీ వాక్యమిచ్చియున్నాను. నేను లోకసంబంధిని కానట్లు వారును లోకసంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును. నీవు లోకము నుండి వారిని తీసికొని పొమ్మని ప్రార్థించుట లేదు కాని దుష్టుని నుండి వారిని కాపాడమని ప్రార్థించుచున్నాను. నేను లోక సంబంధిని కానట్టు వారును లోక సంబంధులు కారు. సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము నీ వాక్యమే సత్యము. నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని. వారు సత్యమందు ప్రతిష్ట చేయబడునట్లు వారి కొరకై నన్ను ప్రతిష్ట చేసికొనుచున్నాను. మరియు నీవు నున్న పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ! నాయందు నీవును నీయందు నేనును ఉన్న లాగున వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమై యుండవలెనని వారి కొరకు ప్రార్థించుచున్నాను." - (యోహాను 17: 14-21)

తొమ్మిదవది ప్రభువైన యేసు ఆశక్తితోను లోతైన అనుభవముతోను ప్రధేయ పూర్వకమైన ప్రార్థనలు చేసెను. - "శరీరధారియైయున్న దినములలో మహా రోదనముతోను, కన్నీళ్ళతోను తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపడెను."- (హెబ్రీ 5:7)

పదవది ప్రభువైన యేసు తన ప్రజలకు ప్రార్థన చేయుట బోధించెను, ప్రార్థన చేయుమని ఆజ్ఞాపించెను. ఆయన తన శిష్యులతో చెప్పిన మాటలు ఈ విధంగా ఉన్నవి. అందు కాయన - "మీరు ప్రార్థన చేయునప్పుడు తండ్రీ! నీ నామము పరిశుద్ధ పరచబడును గాక! నీ రాజ్యము వచ్చునుగాక!..." 'లూకా 11:2-13)

**క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం**



**బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్**

ఆయన కోత పనివారిని గూర్చి ప్రార్థించుమని చెప్పెను. (మత్తయి 9:37,38) - "కోత విస్తారమే గాని పనివారు కొద్దిగానున్నారు. తన కొతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని శిష్యులతో చెప్పెను.

*(వచ్చే సంచికలో...)*

# డియర్ ఎడిటర్...

**✶ దేవా వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు, పుట్టబోవు వారందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనైయుండువరకు నన్ను విడువకుము**

**ఎస్.ఎన్. రావు, బైబిల్ లీగ్, విజయవాడ :**

క్రీస్తునందు వై.కె.రాజు గార్కి, యేసుక్రీస్తు నామంలో వందనములు. మీరు ప్రచురిస్తున్న 'క్రైస్తవనాడు' దయచేసి మాకు పంపండి. మేము గత 20 సం॥లుగా పరిచర్యలో ఉన్నాము. మాకోసం ప్రార్థించండి. మీ కోసం ప్రార్థిస్తున్నాము.

**జవాబు : బ్రదర్ ఎస్.ఎన్.రావు గార్కి వందనములు. మీరు క్రైస్తవనాడు ఎక్కడ చదివారో గాని మమ్మల్ని గుర్తుంచుకొని ఉత్తరం వ్రాసినందుకు ధన్యవాదములు. మీ ఉత్తరం అందినప్పటినుండి క్రైస్తవనాడు పంపుతున్నాం. మీరు ఉత్తరాలు వ్రాయుటవల్ల మేమెంతో ఆనందిస్తాం. తద్వారా మన సంతోషం పరిపూర్ణమవుతుంది. మీ ఉత్తరాలే మాకెంతో ఆదరణ కల్గించి ప్రభువులో మమ్మల్నెంతో బలపడేట్లు చేస్తాయి, మీ బోటి వారు ఉత్తరాల ద్వారా మమ్మల్ని గుర్తిస్తుంటే ప్రభువునందు మేము చేస్తున్న పనికి ప్రతిఫలమదేనని సంతోషిస్తుంటాం. మీ సేవ ప్రభువునందు బహుగా ఫలించాలని అభిలషిస్తున్నాం. ప్రభువు చిత్తమైతే మనమొకనాడు కలుసుకొనులాగున ప్రార్థిస్తున్నాం. మా కోసం ప్రార్థిస్తునందుకు మరోసారి వందనములు. క్రైస్తవనాడును ఆదరిస్తూ ప్రోత్సహిస్తున్న వారందరికోసం & క్రైస్తవనాడును విమర్శ, సద్విమర్శ నాత్మకంగా ఎలా భావించినా వారి కోసం కూడా ప్రతి రాత్రి మా కుటుంబ ప్రార్థనలో ప్రార్థిస్తాం. మమ్మల్ని వృద్ధిపరచేవి మా ప్రార్థనలే కాక మీ మీ ప్రార్థనలని కూడా నమ్ముతున్నాం. మాకిట్టి ధన్యతనిచ్చిన దేవుని స్తుతిస్తున్నాం.**

**ఆర్.సతీష్ కుమార్, ఎం.ఆర్.పేట, పిఠాపురం :**

ప్రభువునందు ప్రియమైన ఎడిటర్ గార్కి, క్రైస్తవనాడు పత్రికను ఒకసారి నా స్నేహితుల దగ్గర చదివాను. అందులో ఉన్న అనేకమైన ఆత్మీయ సంగతులు మేము తెలుసుకొనియున్నాం. కావున ప్రతినెల క్రైస్తవనాడు చదివి అందున్న సంగతులు తెల్సుకోవాలని కోరుతున్నాం. గతేడాది అక్టోబర్ సంచికలో 'రహస్యకానుక సాతాను తంత్రం' అనే అంశంపై ఇంకాస్త వివరణ కావాలని కోరుతున్నాం.

**జవాబు : బ్రదర్ ఆర్. సతీష్ కుమార్ గార్కి, మీ స్నేహితుల యొద్ద చదివిన క్రైస్తవనాడు మిమ్మల్నెంతో ఆకట్టుకొందని నమ్ముతున్నాం. క్రైస్తవనాడు మిమ్మల్ని అలరించిందంటే దానిక్కారణం మీకు లేఖనాలయందున్న ఆసక్తే. బైబిలునందున్న విషయాల్ని తెలుసుకుందామన్న ఆసక్తి ఎందరికో సన్నగిల్లుతున్నాయనుకుంటున్న రోజుల్లో మీ ఉత్తరం నాకెంతో సంతోషాన్నిచ్చింది. అందునా మీరు మా వివరణ సంపూర్ణంగా తెల్సుకోవాలని చూపించిన కుతూహలం నాకెంతో ఆనందాన్నిచ్చింది. ఎందుకంటే బైబిలు ఏం చెబుతుందని ప్రతిదినం వెతుక్కునే నా మనస్థత్వమే దానికి కారణం. నాకున్న అట్టి జిజ్ఞాసే ప్రభువునెరిగిన అతి తక్కువ సంవత్సరాల్లోనే ఆంధ్రా అంతటా ఉన్న మీ బోటి వారి యెదుటకు తీసుకొచ్చిందని నా నమ్మకం. బైబిలును ఎరుగుటలో మీరు చూపిస్తున్న కుతుహలమే రాబోవు రోజుల్లో మిమ్మల్ని కూడా ప్రభువులో ఉన్నత స్థితికి తీసుకెళ్తుందని నాకన్పిస్తుంది. లేఖనాలనెరుగుటకు ఆసక్తి కనబర్చు వారందరూ "దేవునిలో" ఉన్నత స్థితికి ఎదుగుతారని, మహిమ పర్చబడతారని లేఖనాలే సాక్ష్యమిస్తున్నాయి. మీరును ఇదే ఆసక్తిని లేఖనాలనెరుగుటకు కడవరకు కనబర్చండి. అదే మీ యెడల నాకోరిక. ఇక మీరడిగిన అంశంపై ఆ క్రైస్తవనాడులోనే వివరణ సంపూర్ణంగానే ఇవ్వబడింది. మరోసారి చదివి గ్రహించండి. "కానుకను రహస్యంగా ఇవ్వమని బైబిలునందెక్కడా కానరాదు. ప్రభువు రహస్యంగా ఇవ్వమన్నది "ధర్మము". ధర్మమునకు, కానుకకు అసలు పోలికే లేదు. కాబట్టి లేఖనాలను చదువునపుడు పదాల అర్థాలు తెలుసుకుంటూ జాగ్రత్తగా చదవాలి. " అక్షర దోషాలు అర్థాన్ని చంపును" అని నేనెక్కువసార్లు చెబుతుంటాను. ఎందుకంటే లేఖనాల్లోనున్న "దేవుని ఉద్దేశాలు" అక్షర దోషాలవల్ల మారిపోతాయి. తద్వారా లేఖనాల్ని తప్పుగా అర్థంచేసుకొని ఎదుటివారడిగే ప్రశ్నలకు విమర్శలకు సరైన జవాబివ్వలేరు ఎవరైనా. క్రైస్తవనాడు పాఠకులందరూ బైబిల్లోనున్న అన్ని సంగతులూ ఒక క్రమప్రకారం ఎరుగుతూ దేవుని కృపకు పాత్రులవ్వాలన్నదే నా ఆశయం. మాకొరకును ప్రార్థించండి.**

## ✶ నా (దేవుని) మాట 'అగ్ని' వంటిది కాదా

వాక్యాన్ని శీఘ్రముగా వ్యాపింపజేయువారందరూ ఆశీర్వదింపబడుదురు. అగ్నివంటి వాక్యమే మనసుల్లోనున్న కల్మషాన్ని కాల్చివేసి శుద్ధిచేయును. దేవుడు (వాక్యము) అంతరంగములను సరిచేయును. అపుడు శరీరకార్యాలు వాటంతట అవే నిర్వీర్యమవును. అప్పుడే మన జీవితం క్రీస్తులో పుటము వేయబడినదై లోకానికి తేటగా అగుడును. మన బ్రతుకుల్లో, కుటుంబాల్లో ఏవి ఎంతున్ననూ "వాక్యం లేకపోతే" అవన్నియు ఎందుకును కొరగావు. భౌతికంగా మనకున్నవన్నీ దేవుని దృష్టిలో సున్నా. ప్రియులారా! మీకు, మీ పిల్లలకు వాక్యావగాహన ఎంతుందో మీకై మీరు పరీక్షించుకోవాలి. ఎందుకంటే మనలో 'కార్యసిద్ధి' కలగాలంటే వాక్యము ఎరుగుట తప్పనిసరి. జాగ్రత్తసుమా!

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

✶ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.

**ప్రశ్న**: మీ వివరణల్లో ఎవర్నైనా పొగడ్తూ బిరుదులు ఇస్తారా లేక మీరు వ్రాసిన బిరుదులు వారే పెట్టుకొన్నవా? క్రైస్తవనాడులో మునుపు వ్రాసిన ఆర్టికల్స్‌ను బట్టి మా కొచ్చిందీ సందేహం. దీనిపై మీ వివరణేంటో చెప్పగలరు.

**జవాబు** : క్రైస్తవనాడు మునుపటి సంచికల్లో నేనెవరిని గూర్చి వ్రాసినా అవి వారిసేవకు స్పందించి వ్రాసినవే. అవి చదివినవారికి ఆశక్తి సామర్థ్యాలుంటే చేస్తారని నా ఆశ. తద్వారా ప్రభుసేవ బలపడి విస్తరిస్తుందన్న నమ్మకం. ఇక బిరుదులంటారా అవి వారి తాలూకా వారు వారికి పెట్టుకొన్నవే. క్రైస్తవనాయకుల వెన్నంటే ఉంటూ అనవుసరంగా పొగడ్తూ తమ పబ్బంగడుపుకొనే కొందరు ఆనాయకులకు పెట్టిన అసందర్భపు పేర్లే బిరుదులుగా చలామణీ అవుతుంటాయనుట అతిశయోక్తికాదు. మనం ఎవర్నైనా 'సందర్భానుసారంగా' ఎలాగైనా వర్ణించవచ్చు. మనం ఎవర్ని ఎలా వర్ణించినా హృదయంలో పూర్తి స్థానం ప్రభువైన యేసుక్రీస్తువారికే ఇవ్వాలి. తద్విరుద్ధంగా ఉన్నవారందరూ లోకంలో ఎవరో ఒకరి వెనుకే ఉంటూ నెంబరు 6,7,8 లుగా లేక ఆ తరువాత నెంబర్లుగా మాత్రమే మిగుల్తారు. ఎందుకంటే అంతకు ముందున్నస్థానాలు వారికి, వారి కుటుంబాలకు వారికి మాత్రమే వారివ్వగలరు. ఇది అక్షర సత్యం. అందురూ దీన్ని ఎరుగుట అవశ్యం. అదే మన ప్రభువైన యేసుక్రీస్తుని వెంబడిస్తూ ఆయనకై శ్రమించువారికి ఎప్పటికి దేవుని యందు లోకంలో మొదటి స్థానమే కాదనగలరా? ఆలోచించండి!

**ప్రశ్న**: అయితే ఇంతకూ మీరు ఎవరికీ బిరుదులివ్వలేదా, ఇవ్వరా? ఎవరైనా అలా బిరుదులిచ్చుట సమంజసమా కాదా లేఖనాధారంగా తెలుపగలరు.

**జవాబు** : నేనింతవరకు ఎవరిని గూర్చి వ్రాసినా వారి పేర్లకు ముందున్నవి వారిని వెంబడించినవారు వారికి పెట్టిన బిరుదులే. లేక వారంతట వారు పెట్టుకున్నవైనా అయుండాలి.వారు ముద్రించిన కరపత్రాల్లోనే అవి కనబడ్తాయి. ఎవరి "డబ్బా" వారే కొట్టుకుంటున్నారని ఈ విషయంపై ఆంధ్రా అంతటా ఎన్నో చర్చలూ జరుగుతున్నాయనునది లోక విధితమే. రక్షకులైన యేసుకే లేని ఎన్నో బిరుదుల్ని ఎందరో తమ పేర్లకు ముందర వ్రాయించుకుంటున్నారన్నది మీకు తెలిసిందే. అయితే ఈ విషయంపై లేఖనమేమంటోందో చూద్దురు గాని. ఆంధ్రా అంతటానున్న క్రైస్తవనాడు పాఠకులందరు లేఖనం చదివి గ్రహించి తెలియనివారందరికిని తెలపాలని ఆశిస్తూ.... మీ కోసం దేవుని గ్రంథంలోని లేఖనం....

✶ మీరు దయచేసి వినుడి. నేను ఎవరియెడలను "పక్షపాతినై" యుండను. నేను ఎవరికిని "ముఖస్తుతికై బిరుదులు" పెట్టను. ముఖస్తుతి చేయుట నా చేతకాదు. అట్లు చేసిన యెడల నన్ను సృజించినవాడు నను శీఘ్రముగా నిర్మూలము చేయును.

చదివారుగా! మీరు ఎల్లవేళలా పై లేఖనాన్ని గుర్తుంచుకొంటే దేవుడు మిమల్ని "తనయందు" తలగానే ఉండుతారే గాని తోకగా ఉంచరని గ్రహించండి. "దేవునిలో" తలగా ఉన్నవారెందరో లోకంలో గలరు వారిలో నేనూ ఒకడినే అని చెప్పుకొనుటకు సంశయించను. ఎందుకంటే అతిశయించువాడు ప్రభువునందే అతిశయించాలి.

**ప్రశ్న**: మీరు సువార్త చేస్తారని తెలిసింది. అప్పుడు పాటలు పాడరట నిజమా? నిజమైతే ఎందుచేత పాడరు? సాధారణంగా సువార్తికులందరూ పాడతారుకదా.

**జవాబు** : మీరు విన్నది నిజమే. సువార్త గత మూడేండ్లనుండి అనేక ప్రాంతాల్లో ప్రకటిస్తున్నాను. పాటలంటే నాకిష్టమే. క్రీస్తు నెరుగక మునుపు పాటలు బాగానే పాడేవాడిని. క్రీస్తును గూర్చి వ్రాయబడిన కొన్నిపాటల్లో లేఖనవ్యతిరేక పదాలుంటాయి! మరి కొన్ని ఆచరించుట ఎంతో కష్టమైన అర్థాన్నిచ్చే పదాలుంటాయి. లేఖనవ్యతిరేకమని నేను తెలిసీ పాడలేను అందుకే పాడను ఇక ఆచరించుటకు కష్టమైన పదాలున్నవి పాడి ఆచరించలేక ఆపాటల్లో గల మాటల అర్థాలవల్ల దేవుని తీర్పులోకి వెళ్ళి శ్రమలు అనుభవించాల్సి వస్తుంది. అందుకే అటువంటి పాటల్నీ పాడను. రెండురకాలుగా మీకు వివరించిన పాటల్ని ఉదాహరణగా మీకిస్తున్నాను. మీకు అవి తెలుసేమో చూడండి.

1. యేసుని గూర్చి పాడుతూ... నన్ను " కన్నా " తండ్రి..... నను "కొన్నా" తండ్రి అని పాడుతుంటారు. పై పాటలో నన్ను "కన్న" "కొన్న" అను పదాలు ప్రాస బాగుంది కదాని వాడి ఉండొచ్చు. కన్న తండ్రి అంటే పరలోకపు దేవుడనే యేసు చెప్పారు, తండ్రీ అని పిలిచారు. కొన్న తండ్రి అను పదం తండ్రియైన దేవునికి వర్తించదు. యేసు స్వరక్తమిచ్చి మనల్ని కొన్నారని లేఖనాలు చెబుతున్నాయి. యేసు క్రీస్తు తండ్రియైన దేవునికి కుమారులని లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. నేను లేఖనాల్ని నమ్మాలా? లేక మనుష్యులు వారిష్ట ప్రకారం వ్రాసిన అక్షరాల్ని నమ్మాలా? మీరే ఆలోచించండి.

2. ఇంకోపాట.... ఇదిగో దేవా నాజీవితం... "ఆపాదమస్తకం' నీకంకితం... పై పాటలో... దేవునికి నా జీవితాన్ని అప్పగిస్తున్నాననడం సులువే. 'ఆపాదమస్తకం' ఆయనకు అంకితం చేయుట ఆచరణలో ఎంతో కష్టం. అలా చేయుట భూమిపై జన్మించి జీవించిన వారిలో మన ప్రభువైన యేసుక్రీస్తు వారికే సాధ్యం. మనకు అసాధ్యమని గుర్తెరగాలి. అందువల్ల పాటలో పదాల యొక్క అర్థాలు తెలుసుకొని ఆస్థితికి ఎదిగి పాడాలి, ఎవరైనా,. ఈ పాట పాడాలంటే భూమిపై యేసుక్రీస్తువారికే అర్హతుందని గ్రహించాలి. మనమైతే మన జీవన ప్రయాణంలో " అంతమువరకు స్థిరపరచబడతామని"లేఖనం చెప్తుంది. కాబట్టి దేవునిలో స్థిరపరచబడుచున్న మనం ఆపాదమస్తకం దేవునికి అంకితం చేయలేము! లోకంలో అనేక బందకాలు స్వార్థం వైపు మనల్ని తీసుకెళ్తుంటాయి. కాబట్టి మనబ్రతుకులు అపాదమస్తకం దేవునికి అంకితం చేయగలుగుట కష్టమా కాదా మీరే చెప్పాలి.

**ప్రశ్న**: ఎలాంటి పాటలు పాడొచ్చు? మీకు నచ్చినవేవైనా ఉన్నాయా? ఉంటే అవేంటి? మీకు నచ్చిన సింగర్ ఎవరు?

**జవాబు** : లేఖనానుకూలమైన ప్రతి పాట పాడుకోవచ్చు. పాటలో గల పదాల్ని లేఖనాలతో సరిపోల్చండి. మీకు తెలియని వాటిని గూర్చి మీ కాపర్లను అడిగి తెల్సుకోండి. లేఖనానుకూలమైన పాటల్ని నేర్చుకొని పాడండి. అనేకులకు నేర్పండి. అవి మనల్ని క్రీస్సులో బలపర్చుటకు ఉపయోగపడ్తాయి. ఇక నాకు నచ్చిన పాటలంటారా ఈ మధ్యకాలంలోనే నేను విన్నవి ఐదు పాటలు. అందు మొదటిది.... "దేవునికి స్తోత్రము... పరిశుద్ధుడగు దేవునికి స్తోత్రము. ఈ పాటలో గల మూడు చరణాల్లో బైబిలు చెప్పబడి నాకాశ్చర్యం కలిగించింది. మూడే చరణాల్లో బైబిలును చక్కగా వివరించిన ఆ మహాకవి ఎవరో ( నాకు తెలియదు మీకు తెలిస్తే చెప్పండి) ఆయనకు నా వందనాలు. ఆలాగుననే ఆర్.ఆర్.కె.మూర్తిగారు వ్రాసిన, బ్రదర్ దియ్యాప్రసాదరావు గారు పాడిన పాటలు విన్నాను. వాటిలో "ఎంతధన్యులము... మనమెంతధన్యులము" "రెండుదారులు కలిసే చోట గండమున్నది" "రాజుప్రవక్తయాజకుడు" "ఆవాగు ఈ వాగు ఐక్యమైపారు యేసుతో నాబ్రతుకు ఏకమవగోరు" అను పాటలు నన్నెంతగానో ఆకట్టుకున్నాయి. దేవునికి స్తోత్రము అనుపాట ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం గారు పాడినది. మిగిలిన నాలుగు పాటలు ఎంతో ఆనందంతో హృదయాన్ని కదిలింపజేసే విధంగా పాడి నా అభిమాన గాయకులైపోయారు బ్రదర్ దియ్యా ప్రసాదరావు గారు. ప్రభువు చిత్తమైతే ఆయన పరిచయ భాగ్యం కలగాలని కోరుకుంటున్నాను.

## మినిస్ట్రీలు

చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ఎడిటర్

## పరలోకపు పేరడీ కథలు

ఇందులోని పాత్రలు, సన్నివేశాలు కేవలం కల్పితాలు. ఎవరిని ఉద్దేశించినవి కావు. వ్రాయబడుచున్న కథనాలను బట్టి బైబిలును మరింత అవగాహన చేసుకోవాలన్నదే మాఉద్దేశ్యమైయున్నది.

✶ నేను కోరునది సమాధానమే అయినను మాట నా నోట వచ్చినతోడనే వారు యుద్ధమునకు సిద్ధమగుదురు.

# దేవుని భూములు బేరం? దెయ్యాల క్రియలు ఘోరం!!!

........ఆ ఆత్మకు తండ్రియైన దేవుడు చెబుతున్నవే పరలోకపు పేరడీ కథలు. దైవసేవాముసుగులో ఉన్న? తోడేళ్ళను గూర్చి, మరనేక దైవవిరోధ సంబంధిత విషయాలు బైబిలును సరిపోల్చుతూ వ్రాయబడుతున్న పరలోకపు పేరడి కథలు మిమ్మును అలరిస్తూ దేవునిలో ఎదుగుటకు సహకరిస్తాయని నమ్ముతున్నాం.

✶ మార్గము విడిచినవానికి కఠినశిక్ష కలుగును. గద్దింపును ద్వేషించువారు మరణము నొందుదురు

చదవండి చదివించండి
అనేకులకు తెలియజేయండి దేవునిలో బలపర్చండి

ఆగష్టునుండి...

క్రైస్తవనాడు బైబిల్లో గల అనేక లోతైన లేఖన మర్మాలతో కూడిన వివరణలతో ఎందర్నో మేల్కొలుపుతుందని తెలియజేసే మీరు మీ అభిప్రాయాలు మాతో పంచుకొనుటకు ఉత్తరాలు వ్రాయండి

## క్రీస్తు పరిచర్యలు రహస్యమా? బహిరంగమా?

1.కొందరు సేవకులు(?!) తమ పరిచర్యలు దేవునికి తెలిస్తే చాలు ఎవరికీ తెలియక్కర్లేదు అంటుంటారు. ఇలా మాట్లాడువారు సాతాను తంత్రాలకు పడిపోయిన వారేనా? లేక దేవుని జ్ఞానాన్ని లేఖనాధారంగా అవగాహన చేసుకోనివారా?

2.దేవుని పేరిట వచ్చే విరాళాలు ఇంజనీరింగ్ కాలేజీలు, అస్పత్రులు, నర్సింగ్ కాలేజీలు, స్కూళ్ళగా మారిపోవుట దేవుని సేవేనా? అలా ఆస్తులనుగా మార్చుకొంటున్న వారు సేవకు ఆటంకులా? లేక ప్రోత్సాహకులా? వీటన్నిటి విషయమై బైబిలేమంటోంది?

వీలునుబట్టి క్రైస్తవనాడు లో త్వరలో? వివరిస్తాం.

చదివి అనేకులచే చదివించండి. మరనేకులకు తెలియజేయండి.

క్రైస్తవనాడుకు చందాలు కట్టినవారు తగురశీదు పొందండి. ఏజంటుని ఐడెంటిటీ కార్డు చూపమనండి. మోసం జరగకుండుటకై వెంటనే ఫోన్ చేసి నమోదు చేసుకోండి .

ఫోన్ చెయాల్సిన నెంబర్లు: 9346960601,9393121588, 9849134647,

క్రైస్తవనాడులో వచ్చు అడ్వర్టైజ్‌మెంట్లకు స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించి తెలుసుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న బైబిలు వాక్యాన్ని నెరవేర్చండి చందాలు పంపండి

RNI APTEL/2006/17980



ఆరిలోవ

# నిరుపేదల పాలిట 'ఆపద్భాంధవుడు' కంచర్ల అచ్యుతరావు



- పేదకుటుంబాలకు ప్రతీనెల 5కేజీల ఉచిత బియ్యం పంపిణీ
- బడుగు బలహీన వర్గాలు & ఆదరణ కరవైన వృద్ధులకు ఆత్మీయులు
- చేవృత్తుల్లో నైపుణ్యం గల మహిళలకు "చేయూత"తో భరోసా
- పేదవిధ్యార్ధులకు అన్ని విధాలా సహకారం
- బీదలెవరైనా మరణిస్తే తక్షణం స్పందించేతత్వం.
- రోగులకు నిరవధికంగా మందుల పంపిణీ
- ఒకటా రెండా చెప్పుకుంటూ పోతే అన్నింట్లోను కనబడే **కంచర్ల అచ్యుతరావు** వ్యవస్థాపకులుగానున్న సాయిరాం సేవా సమితి

***ఆరిలోవ, విశాఖపట్నం :*** పేదల పాలిట "ఆపద్బాంధవుడు' మన కంచర్ల అచ్యుతరావన్న మాట ఆరిలోవ ప్రాతమంతా విన్పిస్తుంది. ఇలా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాచుర్యం ఆయన పొందుటకు గల కారణం పేదలపై ఆయనకున్న ప్రేమే. ఆ ప్రేమే ఆయనచే అనూహ్యమైన కార్యాలు చేయిస్తోందని ఆయన్నెరిగినవారు కితాబిస్తుంటారు. ఆయనకు పేదలపై మక్కువ చిన్ననాటి నుండే ఉండేదని స్నేహితుల మాట. ఆయన దగ్గరకు ఎవరొచ్చినా ఏ సహాయం అగిడినా తనకున్నంతలోనే కాదనకుండా చేసే స్వభావం కలవారిని ఆయనగూర్చి సాక్ష్యమిస్తుంటారు. ఆకారణంగానే సేవా సంస్థ స్థాపించిన అనతికాంలోనే "వినూత్నమైన'' సేవలతో అందర్నీ ఆకట్టుకొన్నారు కంచర్ల అచ్యుతరావు. ఆయనకొచ్చే ప్రతి ఆలోచనా వినూత్నమేననుటకు ఆయన సేవలే సాక్షి. పేదలకు ప్రతీనెల కుటుంబానికి 5 కేజీల బియ్యం సరఫరా రాష్ట్రంలోనే ఇంతవరకూ లేనిదని తెలుస్తోంది. అందుకు సంబంధిన ప్రక్రియంతా నూతన పోకడలతో నిండిఉంది. పేదకుటుంబాలకు రేషనుకార్డుకుమల్లే కార్డులను తయారు చేయించారు. వాటిపై లబ్ధిదారుల ఫోటోలు, అడ్రసు, వివరాలన్ని ఉంచారు. ఇట్టి పథకం రాష్ట్రంలో ఇంకెక్కడా ఉండక పోవచ్చనే పలువురు అభిప్రాయ పడ్డారు. అలాగే విశాఖ సెంట్రల్ జైల్లోనున్న మహిళా ఖైదీకి ఆడబిడ్డ పుడితే అందుకు సంబంధించిన ఊయల తదితర వస్తు సామాగ్రి నిచ్చారు. ముఖ్యంగా ఆపాపకు విశాఖ సెంట్రల్ జైల్లోనే అధికారుల సమక్షంలోనే వారి బారసాల నిర్వహించారు. ఇది ప్రముఖ ఎలక్ట్రా నిక్ మీడియా చానల్లో కూడా వచ్చింది. జైల్లో బారసాల చేయడ మన్నదీ వినూత్నమే. అలాగే అదే రోజు జైలు ప్రాంగణంలో బోరు వేయించారు. ఖైదీల పిల్లలకు, ఇతర అవుసరాలకు "టాటామేజిక్" వాహనాన్ని విశాఖ సెంట్రల్ జైల్కు తమ సంస్థ తరపున ఇస్తామని చెప్పారు వ్యవస్థాపక అధ్యక్షులైన కంచర్ల అచ్చుతరావు. ఆరిలోవ ప్రాంతలో బీదలెవరు చనిపోయినా తెలిస్తే చాలు తర్వాతి ఖర్చులన్ని సేవాసంస్థవే. అన్నదానాలంటే అన్నిటికంటే ముందుంటుంది ఆయన సంస్థ. ఉచిత బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ వేదికపైనే చేతివృత్తుల మహిళలకు వారి ద్వారా అనేక వస్తువుల ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఆ సంస్థకు "చేయూత'' అనే చక్కని పేరును నిర్ణయించుట ఆయన విజ్ఞతను తెలిపిందని అక్కడున్న అనేకులు చెప్పుకున్నారు. భవిష్యత్తులో తమ సంస్థద్వారా ఆయా ప్రాంతాల్లో పేదబడుగు బలహీన వర్గాలవారికి చేతనయినంత సాయం చేయాలనే ఉందని చెప్పారు. ఉచిత బియ్యం పంపిణీ పథకం ప్రారంభ దినాన విశాఖ సెంట్రల్ జైల్ సూపరిండెండెంట్ ఎ.నర్సింహ తన మనసులో మాటగా ఈ విషయాన్నే వెల్లడిచేసారు. కంచర్ల అచ్యుతరావు ఊరిలో లేనప్పుడుకూడా సేవలు నిరవధికంగా సాగుటకు ఆయన వెంటే ఉంటూ నిస్వార్ధంగా సేవ చేస్తున్న తమ వారే కారణమని ఆయనే వినమ్రంగా చెప్తుంటారు. ఆయన తమ్ముడైన కంచర్ల లక్ష్మణరావు ఆయన ఊర్లో లేనప్పుడు అన్ని విషయాలు క్రమ బద్ధంగా చూసుకుంటారని మిగతాసభ్యులు ఆయన్ను గూర్చి చెబుతారు. తన అన్నయైన కంచర్ల అచ్యుతరావు పనులపై ఇతర ప్రాంతలకు వెళ్లినప్పుడు ఆయనలేని లోటు ఏకోశానా సేవలో కనబడనియ్యరని కంచర్ల లక్ష్మణరావును గూర్చి సంస్థలోను, బయటా మంచి సాక్ష్యం విన్పడుతోంది. సంస్థలో అందరూ అదే అంకితభావం కన్పరుస్తుంటారని సేవాసమితి సభ్యులను ఎరిగిన వారెందరో ముక్తకంఠంతో సాక్ష్య మిస్తుంటారు. అన్ని విధాలా అనూహ్యమైన సేవలతో పేదల గుండెల్లోకి చొచ్చుకుపోతున్న సేవా తత్పరులు, పేదల "ఆపద్భాంధవుడు'' కంచర్ల అచ్యుతరావు మరియు వారు స్థాపించిన సాయిరాం సేవా సమితి దినదినం వర్ధిల్లాలని ఎందరో కోరుకుంటున్నారు. వారి సేవాభారం చూసిన వారెందరో ఇటువంటి వారనేకులు విశాఖలోనే కాదుగాని, ఆంధ్రా అంతటా లేవాలని దేవుని కోరతామని చెప్తూ ఆనందంతో వెళ్తుంటారు. ఆరిలోవలో నిత్యం అలా అనుకుంటున్న వాళ్ళెందరో ఉన్నారనుట అతిశయోక్తికాదు. ప్రభుత్వ పథకాలకంటే వినూత్నమైన పథకాలు కేవలం కంచర్ల అచ్యుత రావు వ్యవస్థాపకులుగా నున్న సాయిరాం సేవాసమితికే సాధ్యమని సేవాదృక్పధం గల వారెందరో కితాబిస్తున్నారు. భవిష్యత్తులో పేదలకై వారెన్నో కార్యాలు చెయ్యాలని ఆరిలోవ వాసులెందరో కుల మత బేధంలేకుండా కంచర్ల అచ్యుతరావు మరియు వారి సేవా సమితి కొరకు ప్రార్ధనలు చేస్తామంటున్నారు. అనేక క్రైస్తవులుకూడా వారి సేవలను చూసి వారిని గూర్చి దేవునికి ప్రార్థిస్తు న్నామని చెప్పారు. కంచర్ల అచ్యుతరావు మరియు వారి సేవా సమితి సేవలు కుల, మత ప్రాతిపదికన కాకుండా అందరూ తమవారేనన్న చందాన ఉంటాయని తెలుస్తోంది. అందుకే కాబోలు ఆయన పేదల పాలిట "అందరివాడు'', "ఆపద్భాంధవుడు'' అయ్యారని భావన ఆరిలోవ ప్రాంతమంతా అందరిలోనూ విన్పడుతోంది.


కంచర్ల లక్ష్మణరావు




చేతివృత్తుల మహిళోపాదికై విశాఖ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎ.నర్సింహ చేతులమీదుగా "చేయూత" ఆవిష్కరణ





విశాఖ సెంట్రల్ జైల్లో 1.బారసాల కార్యక్రమం.
2.బోర్ వేయిస్తున్న దృశ్యం.


ఉచిత బియ్యం పథకం లబ్దిదారులు


చేతివృత్తుల మహిళామణులకు "చేయూత" కొరకు మంతనాలు


విశాఖ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎ.నర్సింహ చేతుల మీదుగా ఉచిత బియ్యం పంపిణీ ప్రారంభం


ఉచిత బియ్యం పంపకమైన తర్వాత కూడా లబ్దిదారులకై వేచిచూస్తున్న సేవాసమితి సభ్యులు & బియ్యం సంచులు

**కొసమెరుపు :** ఏ పథకమైన తగిన సప్లై లేక లబ్దిదారులెందరో వెనుతిరుగుట సర్వసాధారణం! ఉచిత బియ్యంతో లబ్దిదారులెందరో వెళ్ళిన తర్వాత కూడా ఇంకెవరైనా రావోచ్చేమోనని బియ్యం సంచులతో ఎదురుచూచుట **కంచర్ల అచ్యుతరావు** వ్యవస్థాపకులుగానున్న సాయిరాం సేవాసమితికే చెల్లు. అందుకు నిదర్శనమే పై ఫోటో.



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*